
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 25, మార్చి 2026 16 పేజీలు



## రాజీతో సమస్యలను పరిష్కరించుకోండి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : ఈ నెల 28న నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ..ఈ నెల 28వ తేదీ శనివారం నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను పరస్పర సమ్మతితో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.

2లో

తూర్పు అడవుల్లో ఇప్ప పువ్వుల సందడి...



ఆదివాసీల కల్పవృక్షం..

2లో

# ఇప్ప చెట్లు..!

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం మండలాలతో పాటు ఆయా మండలాల్లోని అటవీ గ్రామాల గిరిజనులకు ఇప్ప పువ్వు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్ నెలల్లో ఇప్ప చెట్లు పూతకు వస్తాయి. ఈ సమయంలో అడవి బిడ్డలు తమ కుటుంబ సభ్యులతో కలిసి తెల్లవారుజామునే అడవి బాట పడుతున్నారు. అంతకముందు గత రెండు రోజుల క్రితం ఇప్పపువ్వు సేకరణకు ముందు ఇప్ప చెట్ల వద్ద గిరిజనులు పసుపు, కుంకుమతో పాటు నైవేద్యాన్ని సమర్పించి వేడుకున్నారు. ఇప్ప పువ్వు సేకరణకు వెళ్లేటప్పుడు ఎవరికీ కూడా ఎలాంటి ఆపద రావద్దని అందరూ సంతోషంగా ఉండాలని ప్రకృతి పరంగా తమ సాంప్రదాయపరంగా ఉదయాన్నే తలంటు స్నానం ఆచరించి ఎంతో నియమ నిష్టలతో పూజలు నిర్వహించి ప్రతి ఏటా మాదిరిగానే తమ మొక్కులను సమర్పించుకున్నారు.

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

- గిరిజనులకు కాసుల పంటగా నిలుస్తున్న ఇప్ప పువ్వు..
- ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్ నెలల్లో ఇప్ప పువ్వు సేకరణ...
- రక్తహీనతను తగ్గించేందుకు మేలు చేసే ఇప్ప పువ్వు...
- అడవి బిడ్డలకు ఇప్ప పువ్వు 'బంగారపు' పంట..
- ఇప్ప పువ్వు సేకరణతో మహిళా సంఘాలకు ఉపాధి...
- క్వింటాల్‌కు రూ.3,000-పలుకుతున్న మద్దతు ధర..!

### మావోయిస్టు అగ్రనేత

# పాపారావు లొంగుబాటు.!

లొంగిపోయిన వారిలో డివిసిఎం కమిటి సభ్యుడు ప్రకాష్‌తోపాటు మరో 17 మంది సభ్యులు.. వీరిలో మహిళలు 7గురు



2లో

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : దేశంలోని పలు రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టు పార్టీ ఇప్పుడు ఆపరేషన్ కగార్‌తో.. అతలాకుతలమై రెండు సంవత్సరాలు పాటు సాగిన ఆపరేషన్‌లో వందలాది మంది ఎదురుకాల్పుల్లో చనిపోగా, దేశంలోని పలు రాష్ట్రాలలో ఇప్పటి వరకు రెండువేల పైచిలుకు మంది లొంగిపోయారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌లో భాగంగా 2026, మార్చి31వ తేదినాటికి డెడ్‌లైన్ విధించడంతో ఆసమయం దగ్గర పడుతున్న వేళ మావోయిస్టు పార్టీలోని చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లోని పశ్చిమబస్తర్ డివిజన్‌లో కీలక మోస్ట్‌వాంటెడ్ కమాండర్‌గా పలు రాష్ట్రాలలో అనేక కేసులు నమోదై ఉన్న కమాండర్ పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య

# రెండేళ్లుగా రోడ్డే డ్రైనేజీ

- విలీన గ్రామానికి డ్రైనేజీ అవస్థలు
- రోడ్డు పైన పారుతున్న మురుగు నీరు
- నోటీసులకు పరిమితమైన బల్దియా
- ఆరోగ్య సమస్యలకు నిలయంగా నీటి గుంతలు
- బల్దియా తీరుపై స్థానికుల ఆగ్రహం

2లో

వరంగల్ సిటి మార్చి24 ప్రభాతవార్త: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో సుమారు 42 గ్రామాలు మార్చి నెల 2013 సంవత్సరం లో విలీనమయ్యాయి. విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ విలీన గ్రామాలు నగర శివారు ప్రాంతాలు కావడం తో అక్కడక్కడా డ్రైనేజీ వ్యవస్థలు లేక నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఎప్పటికి జనం, వాహనాదారుల తో రద్దీగా ఉండే నాయుడు పంపు, బెస్తం చెరువు ప్రాంతాలు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి నోచుకోలేదు.



# మావోయిస్టు అగ్రనేత పాపారావు లొంగుబాటు.!

**లొంగిపోయిన వారిలో డివిసిఎం కమిటి సభ్యుడు ప్రకాష్ తోపాటు మరో 17 మంది సభ్యులు.. వీరిలో మహిళలు 7గురు**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** దేశంలోని పలు రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టు పార్టీ ఇప్పుడు ఆపరేషన్ కగార్‌తో.. అతలాకుతలమై రెండు సంవత్సరాలు పాటు సాగిన ఆపరేషన్‌లో వందలాది మంది ఎదురుకాల్పుల్లో చనిపోగా, దేశంలోని పలు రాష్ట్రాలలో ఇప్పటి వరకు రెండువేల పైచిలుకు మంది లొంగిపోయారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌లో భాగంగా 2026, మార్చి31వ తేదినాటికి డెడ్‌లైన్ విధించడంతో ఆసమయం దగ్గర పడుతున్న వేళ మావోయిస్టు పార్టీలోని చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లోని పశ్చిమబస్తర్ డివిజన్‌లో కీలక మోస్ట్‌వాంటేడ్ కమాండర్‌గా పలు రాష్ట్రాలలో అనేక కేసులు నమోదై ఉన్న కమాండర్ పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య మరో 17మంది మావోయిస్టులు వారి ఆయుదాలతో పాటు నేడో.. రేపో.. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ ఎస్పి ఎదుట లొంగిపోనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు రాడర్ వ్యవస్థతో మావోయిస్టుల కదలికలను ఎప్పటికప్పుడు దండకారణ్యంలో పసిగడుతున్న భద్రత బలగాలు. పాపారావు ఆయన అనుచరుల కోసం దండకారణ్యంలో ప్రత్యేక ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఈ మేరకు మధ్యవర్తుల ద్వారా మంగళవారం ఉదయం చత్తీస్‌ఘడ్‌లోని నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలోకి వెళ్లిన మధ్యవర్తులు చర్చలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. చర్చలు సఫలం కావడంతో లొంగుబాటు కోసం చకచక ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తుంది. మార్చి 31 దగ్గర పడుతున్న ఈ తరుణంలో దేశంలోని నలుమూలాల మావోయిస్టుల సంపూర్ణ నిర్మూలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ఇప్పటి వరకు దాదాపుగా సత్ఫలితాలనే ఇచ్చింది. ఆపరేషన్ కగార్ 2 దాడులను తట్టుకోలేని కేంద్ర, రాష్ట్ర కమిటీలకు చెందిన మావోయిస్టు అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లోజుల వేణుగోపాల్, తక్కల్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్‌లాంటి అగ్రనేతలు ఇప్పటికే వందల సంఖ్యలో చాలా మంది తమ అనుచరులతో కలిసి లొంగిపోయారు. ఇది ఇలా ఉండగా.. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మావోయిస్టు అగ్రనేత ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి, జార్ఖండ్‌కు చెందిన మిసేల్ బెస్రా, నరహరి ఇప్పటికే అజ్ఞాతంలోనే ఉండిపోయారు. వీరిలో మావోయిస్టు అధినేత గణపతి, నరహరి ఆచూకీ ఎలాంటి సమాచారం భద్రత బలగాలకు అందకపోవడంతో తమ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం రాడర్ వ్యవస్థతో పాపారావు అయన అనుచరులను గుర్తించడం జరిగినట్లు భద్రత బలగాలు పేర్కొంటున్నాయి. జనజీవన స్రవంతిలోకి రావడం చర్చలు సఫలికృతమైనట్లు విశ్వసనీయ సమాచారం. జార్ఖండ్ అగ్రనేత మిసేల్ బెస్రా లొంగుబాటు కోసం భద్రత బలగాలు శతివిదాల ప్రయత్నిస్తున్నారు. ఇంక ఇప్పటి వరకు అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు టాప్‌మోస్ట్ లీడర్లు పార్టీలో కొనసాగుతున్నట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వారిని వేళ్ల మీద లెక్కించే కొంతమంది మావోయిస్టు సీనియర్ నాయకులు ఇంక అజ్ఞతంలో ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడిస్తున్నాయి. మార్చి 31 లోగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు స్వచ్ఛందంగా ఆయుదాలతో ముందుకు వచ్చి లొంగిపోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు శివధర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు జనజీవన స్రవంతిలోకి రావాలని, రెడ్ కార్పెట్ పర్చి స్వాగతిస్తున్నారు. మార్చి 31వ తేది డెడ్‌లైన్ ముగిసాక ఏరివేత కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేస్తున్నారు. లొంగిపోనున్న పాపారావు పేరున 2కోట్ల రూపాయల రివార్డ్ ఉన్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ఆయన వెంట వచ్చే మావోయిస్టులకు వారిపైన ఉన్న రివార్డులను యధావిధిగా వారికి అందజేస్తామని అధికారులు వెల్లడిస్తున్నారు.

# ఆదివాసీల కల్పవృక్షం.. ఇప్ప చెట్లు...!

-తూర్పు అడవుల్లో ఇప్ప పువ్వుల సందడి...

-గిరిజనులకు కాసుల పంటగా నిలుస్తున్న ఇప్ప పువ్వు..

-ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్ నెలల్లో ఇప్ప పువ్వు సేకరణ...

-రక్తహీనతను తగ్గించేందుకు మేలు చేసే ఇప్ప పువ్వు...

-అడవి బిడ్డలకు ఇప్ప పువ్వు 'బంగారపు' పంట..

-ఇప్ప పువ్వు సేకరణతో మహిళా సంఘాలకు ఉపాధి...

-క్వింటాల్‌కు రూ.3,000/- పలుకుతున్న మద్దతు ధర..!



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం మండలాలతో పాటు ఆయా మండలాల్లోని అటవీ గ్రామాల గిరిజనులకు ఇప్ప పువ్వు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్ నెలల్లో ఇప్ప చెట్లు పూతకు వస్తాయి. ఈ సమయంలో అడవి బిడ్డలు తమ కుటుంబ సభ్యులతో కలిసి తెల్లవారుజామునే అడవి బాట పడుతున్నారు. అంతకముందు గత రెండు రోజుల క్రితం ఇప్పపువ్వు సేకరణకు ముందు ఇప్ప చెట్ల వద్ద గిరిజనులు పసుపు, కుంకుమతో పాటు నైవేద్యాన్ని సమర్పించి వేడుకున్నారు. ఇప్ప పువ్వు సేకరణకు వెళ్లేటప్పుడు ఎవరికీ కూడా ఎలాంటి ఆపద రావద్దని అందరూ సంతోషంగా ఉండాలని ప్రకృతి పరంగా తమ సాంప్రదాయపరంగా ఉదయాన్నే తలంటు స్నానం ఆచరించి ఎంతో నియమ నిష్టలతో పూజలు నిర్వహించి ప్రతి ఏటా మాదిరిగానే తమ మొక్కులను సమర్పించుకున్నారు. అనంతరం అటవీ గ్రామాల్లో ఇప్ప పువ్వుల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజనులు చెట్ల కింద పడిన తాజా పూలను సేకరించి, వాటిని శుభ్రం చేసి ఎడబెడతారు. గిరిజన సహకార సంస్థ ద్వారా ప్రభుత్వం ఈ ఏడాది ఇప్ప పువ్వుకు క్వింటాల్‌కు సుమారు రూ.3వేలు, కిలోకు రూ.30 వరకు మద్ధతు ధర కల్పిస్తోంది. గతంలో వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకునే గిరిజనులు, ఇప్పుడు నేరుగా జీసీసీ కేంద్రాల్లో విక్రయిస్తూ మెరుగైన లాభాలు పొందుతున్నారు.



**-ఇప్ప పువువ్వ ఉపయోగాలు..విలువ ఆధారిత ఉత్పత్తులు...**

కేవలం సాంప్రదాయాక పానీయాలకే(సారా) పరిమతం కాకుండా, ఇప్ప పువ్వుతో ఇప్పుడు వినూత్నమైన పోషక ఆహారాలు తయారవుతున్నాయి. ఇప్ప పువ్వులో కాల్షియం, ఐరన్, పోటాషియం మరియు విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది గర్భిణీలు మరియు బాలింతలకు రక్తహీనత తగ్గించడానికి ఎంతో మేలు చేస్తోంది. మహిళా స్వయం సహాయ్క సంఘాలు ఇప్ప పువ్వుతో రుచికరమైన లడ్డూలు, బర్ఫీలు తయారు చేస్తున్నాయి. మేడారం జాతర వంటి సందర్భాల్లో ఈ లడ్డూలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఆయుర్వేదంలో దీనిని కీళ్ల నొప్పులు, నోటి పూత మరియు ఇతర అనారోగ్య సమస్యల నివారణకు ఉపయోగిస్తారు. ఎండబెట్టిన పూలతో టీ ప్యాకెట్లు, చాక్లెట్లు, జామ్ మరియు పచ్చళ్లు కూడా తయారు చేస్తున్నారు. ఇప్ప పువ్వు నిల్వ చేయడానికి సరైన శీతలీకరణ గిడ్డంగులు మరియు లడ్డూల తయారీకి అవసరమైన యంత్రాలను ప్రభుత్వం సమకూర్చితే మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్థానిక మహిళా సంఘాలు కోరుతున్నాయి.

# రాజీతో సమస్యలను పరిష్కరించుకోండి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** ఈ నెల 28న నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ..ఈ నెల 28వ తేదీ శనివారం నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను పరస్పర సమ్మతితో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా క్రింది కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చునని క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు,కుటుంబ మరియు వైవాహిక సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఈ కేసుల్లో కక్షి దారులు, రాజీ మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పరిష్కారం పొందవచ్చని తెలిపారు. చిన్న చిన్న వివాదాల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవడం కన్నా రాజీ ద్వారా పరిష్కారం ఉత్తమమని సూచించారు. జ్యుడీషియల్ శాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కావున తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలనుకునే వారు సమీప పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు తక్షణ న్యాయం లభిస్తుందని ఎస్పీ తెలిపారు.





# రెండేళ్లుగా రోడ్డే డ్రైనేజీ

విలీన గ్రామానికి డ్రైనేజీ అవస్థలు

రోడ్డు పైన పారుతున్న మురుగు నీరు

నోటిసులకు పరిమితమైన బల్దియా

ఆరోగ్య సమస్యలకు నిలయంగా నీటి గుంతలు

బల్దియా తీరుపై స్థానికుల ఆగ్రహం

**వరంగల్ సిటి మార్చి24 ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో సుమారు 42 గ్రామాలు మార్చి నెల 2013 సంవత్సరం లో విలీనమయ్యాయి. విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారు.ఈ విలీన గ్రామాలు నగర శివారు ప్రాంతాలు కావడం తో అక్కడక్కడా డ్రైనేజీ వ్యవస్థలు లేక నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పటికి జనం,వాహనాదారుల తో రద్దిగా ఉండే నాయుడు పంపు,బెస్తం చెరువు ప్రాంతాలు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి నోచుకోలేదు. దానితో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి మురుగు నీటి నిలయంగా మారడంతో స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.రెండు సంవత్సరాలుగా రోడ్డు పైన మురుగు నీరు చేరుతూ అధ్వానంగా తయారైన దుస్థితి పై బల్దియా అధికారులు నోటిసులకు పరిమితమ య్యారు. కంటితుడుపు చర్యలతో చేతులు దులుపుకుంటున్నారని కార్పొరేషన్ అధికారుల పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై మురుగు నీరు చేరి నిల్వ ఉండడంతో స్థానికుల ఆరోగ్య సమస్యల కు నిలయంగా మారాయి. అలాగే వాహనాల రాకపోకలతో గుంతలుగా మారి ప్రమాదాలకు ఆయువు పోస్తున్నాయి. అక్కడ నివసిస్తున్న స్థానికులకు దుర్వాసన, దోమల తో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ప్రదానంగా అక్కడ డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడం తో వ్యాపారస్తులు వాడిన నీరు రోడ్డు పైకి కాలువలు ద్వారా రోడ్డు పైకి పంపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం షాపుల యజమానులకు మాత్రం నోటీసులు పరిమితం చేసుకొని అసలు సమస్యను పట్టించుకోకుండా నోటిసులుతో సరి పెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో షాపుల వారికి నోటిసులు ఇచ్చి సంవత్సరం దాటిన ఇంతవరకు ఎలాంటి పరిష్కారం చూపకపోవడం తో బల్దియా తీరు పై పలు అనుమానాలకు దారి తీస్తుంది.

**మురుగు నీటితో సమస్యలు**

రెండు సంవత్సరాలుగా రహదారిపై మురుగు నీరు చేరడంతో స్థానికులకు అనేక సమస్యలు తలెత్తడం జరుగుతుందని వాపోతున్నారు.రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి మురుగు నీటి నిల్వలు ఏర్పడ్డాయి.దానితో దోమలు వృద్ధి చెందడానికి అవాస ప్రాంతాలుగా నీటి గుంతలు మారాయని స్థానికులు అంటున్నారు. దాని వలన డెంగ్యూ, మలేరియా, మెదడు వాపు, చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తించే ప్రమాదం ఉందని నివాస ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రేటర్ అధికారులు మాత్రం డ్రైనేజీ నిర్మాణానికి ఎలాంటి పరిష్కారం చూపక పోవడం తో విచారం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన నివాస ప్రాంత వాసులకు ఏలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి పూనుకోవాలని పలువురు కోరుతున్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

నల్లబెల్లి,మార్చి 24, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ రుద్రగూడెం గ్రామ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల రాజిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రఘుసాల రవి, అనుముల లింగారెడ్డి, మల్లాడి నితిన్ రెడ్డి, మేకల గీతిక అనే బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో అందజేసినట్లు వారు పేర్కొన్నారు. మొత్తం బాధితులకు రూ. 114000 విలువ గల చెక్కులను అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు



గాదె. కరుణాకర్, మంద లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బైకానీ శివకోటి, రఘు సాల హనుమంతు భయ్యా కుమార్, అంబరగొండ రాజు, యూత్ అధ్యక్షులు వక్కల అయ్యప్ప, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎలకపల్లి చింటూ, అజ్మీర రాజేందర్, వక్కల రమేష్, తూముల రవి, గద్దల సురేష్, ఎలకపల్లి మధు, ఆకుల సందీప్, రాములు, సారంగం తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన బాధితులు కుసుంభ ప్రవళిక శ్రీపతి కుమారస్వామి కుసుమా సునీతలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరువతో ఇటీవల మంజూరి కాగా ఆ చెక్కులను నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ చేతుల మీదుగా బాధితులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు కుంచాల రాజు, శోభన్, కోడూరు రాయసాబ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి, నర్సంపేట ఎమ్మెల్యే గుంతి మాధవరెడ్డి సహకారంతో మండలంలోని ఎల్లాయిగూడెం 16 చింతల్ పుల్లయ్యబోడు తండా గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు విక్రమ్ బద్రి ఈర్యా నాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు మెరుగైన



రోడ్ల రవాణా సౌకర్యం కల్పించడానికి సిసి రోడ్ల పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నందున ప్రజలు వీటిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మోహన్ నాయక్, హనుమ నాయక్, మైబు సింగ్‌రాథోడ్, రవి నాయక్, దారా రంజిత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప సర్పంచ్ బండి హరీష్, బాణోత్ రమేష్, ఉపసర్పంచ్ పానుగంటి కొమురయ్య, నాయకులు మాజీ సర్పంచ్ మజ్జిక రాంబాబు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాషబోయిన రమేష్, నర్సు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ మెడల్ సాధించిన సిద్ధార్థ విద్యార్థి

చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలోని సిద్ధార్థ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి పి. శశాంక్ ప్రతిష్టాత్మకమైన ఎస్ఓఎఫ్ నిర్వహించిన ఇంటర్నేషనల్ కంప్యూటర్ సైన్స్ ఒలంపియాడ్(ఎసీఎస్‌వో)లో సిల్వర్ మెడల్ సాధించారు. గత జనవరి 22న నిర్వహించిన టాలెంట్ పరీక్షలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిజోనల్ ర్యాంక్ -2 సాధించి ఆదర్శంగా నిలిచారు. విద్యార్థి ప్రతిభను గుర్తించిన పరీక్ష నిర్వాహకులు శశాంక్‌కు 2,500 నగదు బహుమతి, జోనల్ సిల్వర్ మెడల్, సర్టిఫికేట్లు అందుకున్నారు. కాగా అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థిని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను సర్టిఫికెట్‌తో పాటు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో తమ విద్యార్థులు ఎంతో ప్రతిభ కలిగి ఉన్నారన్నారు. అలాంటి వారందరినీ ఎల్లప్పుడు ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్ రెడ్డి, ఎస్‌వోఎఫ్ కోఆర్డినేటర్ మేడి రమేష్ గౌడ్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## అమరవీరుల త్యాగాలను మరవలేము

దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త



అమరవీరుల త్యాగాలను ఎల్లప్పుడు మరిచిపోమని ఏఐఎఫ్టీయు(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేషం అన్నారు. తిమ్మంపేట గ్రామంలో మంగళవారం భగత్‌సింగ్ 95వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. భగత్ సింగ్ సేవలను ఎప్పుడు మర్చిపోమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు శ్రీరాముల ప్రశాంత్, భూమ అశోక్, కూనూరు సతీష్, శివరాత్రి కుమార్, ఎలకంటి కుమారస్వామి, నల్లగొండ రాజ్‌కుమార్, పిల్లల చిరంజీవి, ఎర్ర నాగరాజు, రమేష్, నరేష్, శ్రీకాంత్, శంకర్, సుమన్, ఉంద్రాతి ప్రమోద్, ప్రశాంత్, నిరంజన్, శ్రీధర్, రజినీకర్, గోపి, రాజు, బిక్షపతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పశువులను కాపాడుకోవాలి



దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త

పశువులను రక్షించుకోవాలని పశువైద్యాధికారి బాలాజీ అన్నారు. మండలంలోని నారాయణతండాలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 58 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశులకు వ్యాదులు రాకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. పశువులకు గడ్డి పెంచుకోవాలన్నారు. రైతులకు పశువులకు వచ్చే వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అజీనమర నిర్మల, వంశీ, సిబ్బంది పావని, గోపాలమిత్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాల పంపిణి



దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త

దుగ్గొండి మండలంలో ఉద్యానవన శాఖ నుండి రైతులకు వంద శాతం సబ్సిడీ పైన ఐదు రకాల కూరగాయల విత్తనాలు( టమాట, పచ్చిమిర్చి, బెండ, తోటకూర, పాలకూర) ఉన్న కూరగాయల విత్తనాల కిట్లను అందించారు. రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంపొందించుట ప్రోత్సహించుట కొరకు, ఉచితంగా కూరగాయల విత్తనాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకొని, ప్రత్యామ్నాయ, సుస్థిర వ్యవసాయాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలో మండల వ్యవసాయ అధికారి గాజుల శ్యామ్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి హనుమంత్, ఉద్యానవిస్తరణ అధికారి త్రివేణి, లక్ష్మిపురం, వెంకటాపురం, తోగర్రై, శివాజీనగర్, తదితరలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉపాధ్యాయుల బోధనను సద్వినియోగం చేసుకోవాలని ఒకటవ వార్డ్ కౌన్సిలర్ కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్ పిలుపునిచ్చారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్ టైబెల్టులులను మంగళవారం కౌన్సిలర్ కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్ పంపిం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలపేతం కోసం సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, మధ్యాహ్న భోజనం అల్పాహారం, పౌష్టిక ఆహారం దుస్తులు, పుస్తకములు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకమైన యూనిఫామ్, టైబెల్టులు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ మొలుగూరి మమత, ప్రధానోపాధ్యాయులు ఎస్. కె సర్దార్, రామచంద్రం, ఉపాధ్యాయులు దారావత్ బిక్షం, మాలోతు సమ్మయ్య, రజిత, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



నెక్కొండ, మార్చి 24, ప్రభాతవార్త

నెక్కొండ మండలం బంజరపల్లి గ్రామానికి చెందిన సంగని సతీష్ మాతృమూర్తి సంగని నిలమ్మ మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ పరామర్శలో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, మాజీ సర్పంచ్ బాధవత్ స్వరూప రవి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగలో పాల్గొన్న మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్

నెక్కొండ, మార్చి 24, ప్రభాతవార్త



నెక్కొండ మండలం వాగ్య నాయక్ గ్రామ పంచాయతీలో దుర్గమ్మ 8 వ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ డిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగాపాణి, మండల నాయకులు మాతంగి రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు బోద అనిల్, వార్డు మెంబర్ లావుడ్యా సేవ లాల్, మంగీలాల్, హిర లాల్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో సర్కారు బడులకు మహర్ధశ

-మహాముత్తారం

పాఠశాలలో స్మార్ట్ విప్లవం

-ప్రారంభించిన

కలెక్టర్ రాహుల్ శర్మ

-హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులతో

పాఠశాలల రూపురేఖలు మార్పు

మహాముత్తారం, మార్చి 24, ప్రభాతవార్త

జిల్లాలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మహా ముత్తారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్మార్ట్ తరగతి గదులు, ఆధునికీకరించిన మరుగుదొడ్లు, ఎంఆర్‌సి




భవనం మరియు చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆటపరికరాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూమారుమూల గ్రామాల అభివృద్ధికి ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అవగాహన కల్పించేందుకు హెచ్ డి ఎఫ్ సి ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్, ఎంఆర్ఐ యంత్రాలను హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సి ఎస్ ఆర్ నిధులు ద్వారా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో సిఎస్ఆర్ నిధుల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ముద్రమళ్ల రాజేందర్, హెచ్‌డిఎఫ్‌సి జోనల్ మేనేజర్ కరుణాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారి బాబూరావు, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కుమారస్వామి, తహశీల్దార్ దండు శ్రీనివాస్, ఎంపిడిఓ ప్రకాష్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, హెచ్‌డిఎఫ్‌సి ఏరియా మేనేజర్ సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కొండగొర్ల బాపు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ ఫలితాలలో శ్రీ వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

మల్హార్‌రావు, మార్చి 24, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని శ్రీ వాగ్దేవి విద్యాలయం విద్యార్థులు మంగళవారం ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం టీజీ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశం కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించగా శ్రీ వాగ్దేవి విద్యాలయానికి చెందిన నలుగురు విద్యార్థులు బూడిద రిశ్వంత్ , గొల్లపల్లి కృషికువర్ధన్, ఇందారపు అగస్త్య మరియు ఒల్లాల ప్రశాంజిత్ లు ఉత్తీర్ణత సాధించారు. ప్రవేశ పరీక్షల ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్‌లు బూడిద సదానందం, కొలిపాక రాజ్‌కుమార్ అభినందించారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

-రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి

మల్హార్‌రావు, మార్చి 24, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతుండ్ల గ్రామంలో మహిళ సమైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి ద్యేయంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశానుసారం మహిళా సంఘాలకు కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారి నర్సింగ్న్గ, మాజీ ఎంపీపీ చింతల పల్లి మలహార్ రావు, సొసైటీ మాజీ చైర్మెన్ ఇప్ప మొండయ్య, గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, తాటికొండ కేశవచారి, పింగళి వంశీ ,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మాజీ సర్పంచ్ రాజునాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజసమ్మయ, కిషన్ నాయక్, జక్కుల వెంకటస్వామి, బియ్యని కుమార్, జంబోజు రవీందర్, గై నరేష్, గంగుల రమేష్, పాలెం శ్రీనివాస్, అంజి, ఏపీఎం హనుమంత్ రావు, సిసి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతుండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో వెజిటబుల్ సలాడ్ డే

మల్హార్‌రావు, మార్చి 24, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద తుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా వెజిటేబుల్స్ సలాడ్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.తిరుపతి మాట్లాడుతూ.. విద్యార్థులు పచ్చి తాజా కూరగాయలను తినడం ద్వారా కావలసిన ఖనిజ లవణాలు, పోషక పదార్థాలు లభిస్తాయని విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వెజిటబుల్ సలాడ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పానుగంటి మానస, సిహెచ్ శర్మ, మహమ్మద్ యాకూబ్ పాషా, ఐత మహేందర్, మందల సుజాత, అజ్మీర గోపి నాయక్, తోట చంద్ర ప్రకాష్, ఓఎస్ కట్యాల సందీప్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

-జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ

-కాటారం రైతువేదికలో టైలరింగ్ శిక్షణ కేంద్రం సందర్శన

కాటారం, మార్చి 24, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కొనసాగుతున్న టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మి ్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె శిక్షణ పొందుతున్న మహిళలతో ముఖాముఖి మాట్లాడి, వారు నేర్చుకుంటున్న నైపుణ్యాల గురించి, శిక్షణపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేద మహిళల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వారికి స్వయం ఉపాధి కల్పించాలనే ఉన్నత ఆశయంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. లర్నర్స్ అందరూ క్రమశిక్షణతో, శ్రద్ధగా శిక్షణ పొంది భవిష్యత్తులో సొంతంగా ఉపాధి పొందేలా ఎదగాలని ఆమె సూచించారు. శిక్షకులతో మాట్లాడిన అడిషనల్ కలెక్టర్, శిక్షణ నాణ్యతలో రాజీ పడకూడదని, అభ్యాసకులకు అన్ని మెళకువలు నేర్పించాలని ఆదేశించారు. ఏపీఎం రవీందర్ ద్వారా శిక్షణ కొనసాగుతున్న తీరును, అక్కడ ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అభ్యాసకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన శిక్షణ, మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఫర్జానా బేగం, డిపిఎం గోవింద్, ఎంపిడిఓ బాబు, ఏపీఎం రవీందర్, ఎంపీఓ వీరస్వామి, సీసీలు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, శిక్షకులు మరియు పెద్ద సంఖ్యలో అభ్యాసకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులపై ఎంపీడీఓ సమీక్షా సమావేశం

పలిమెల, మార్చి 24, ప్రభాతవార్త



మండలంలో అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఉపాధి హామీ పథకం అమలు, గ్రామపంచాయతీల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు చేపడుతున్న పనులు సమయానికి, నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎం.పి.డిఓ సూచించారు. ముఖ్యంగా నర్సరీల నిర్వహణలో లోపాలు లేకుండా, మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పచ్చదనం పెంపొందించడంలో నర్సరీల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై రాజీ పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొని తమ తమ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని వివరించారు.

## ప్లాస్టిక్ నిషేధంపై వాలంటీర్ల అవగాహన ర్యాలీ

మహదేవపూర్, మార్చి 24, ప్రభాతవార్త




మహాదేవ పూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఈ.మాధవి ఆధ్వర్యం లో కాళేశ్వరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రెండవ రోజు పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని కోరారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఆర్థిక అక్షరాస్యతపై సిఎఫ్ఎల్ఓ బాలకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, కళాశాల వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు వంగపల్లి పరశురాములు, వాలంటీర్లకు ఆర్థిక నిర్వహణ, పొదుపు అలవాట్లు, బ్యాంకింగ్ సేవల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

పాలకుర్తి, మార్చి 24 ప్రభాతవార్త :



పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మంగళవారం కలిసి విజ్ఞప్తి చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన వివిధ మండలాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఆయనను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయ మార్కెట్లలో సరైన మౌలిక వసతుల లేమి, నిల్వ సదుపాయాల కొరత, రైతులు పంటలను అమ్ముకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటి అంశాలను వివరించారు. తొర్రూర్, కొడకండ్ల, పాలకుర్తి ప్రాంతాల్లోని వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి తుమ్మల రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, మార్కెట్ల అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌లు అనుమాండ్ల తిరుపతి రెడ్డి, నల్ల అండాలు శ్రీరామ్, లావుడియా మంజుల భాస్కర్, వైస్ చైర్మన్ బట్టు నాయక్, మల్లారెడ్డి, సాయికృష్ణ పాల్గొన్నారు.

## ఏక కాలంలో రైతుభరోసా విడుదల చేయాలి

బచ్చన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త :



రైతులకు రైతు భరోసాను ఏకకాలంలో వేయాలని, అదేవిధంగా ఐకెపి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బచ్చన్నపేటలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ హుస్సేన్‌కు అందజేశారు. ఈసందర్భంగా రైతుసంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎడబోయిన రవీందర్‌రెడ్డి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదలవారీగా కాకుండా ఏకకాలంలో నిధులు విడుదలచేసి రైతుల ఖాతాలో వెయ్యాలని, మండలంలో వెంటనే ఐకెపి సెంటర్లను ప్రారంభించాలన్నారు. మండలంలో రైతులు ఆరుగాలం కష్టపడి వేసిన వరి పంట చేతికొచ్చే సమయంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావులలో నీరు లేక వరి పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని వెంటనే దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపి రైతులకు సాగునీరు అందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రైతుసంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల నాయకులు రావుల రవీందర్‌రెడ్డి, తాడెం రాములు, బైరగొని బలరాములు, రామగళ్ళ అశోక్, చక్రం సులోచన, తాడూరి వెంకటమ్మ, గుండ రవి, కుడుదుల నరసయ్య, బాలరాజు, చొక్కంయాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో సీటుసాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

కొడకండ్ల, మార్చి 24 ప్రభాతవార్త :



కొడకండ్ల లోని హరిజనవాడ ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు 5వ తరగతి గురుకుల ప్రవేశపరీక్ష లో మొదటి ఫేజ్‌లో ఏడుగురు విద్యార్థినులు సీటు సాధించారని ప్రధానోపాధ్యాయురాలు శోభ తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ ఏడుగురు బాలికలు, ఇద్దరు బాలురు మొత్తం తొమ్మిదిమంది విద్యార్థులు గురుకులం ప్రవేశపరీక్ష రాస్తే బాలికలందిరికి సీటురావడం చాలా హర్షణీయమన్నారు. ఇద్దరు కొడకండ్ల గురుకులం, ఇద్దరు పాలకుర్తి గురుకులం, ఒకరు మొండ్రాయి, మరొకరు తొర్రూరు, ఒకరు పెంబర్తి గురుకులాల్లో సీట్లు సాధించారని హర్షంవ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అన్ని సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యలభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కొక్కు రాజశేఖర్ పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వరుడి హుండీ ఆదాయం లెక్కింపు - హుండీ ఆదాయం రూ.15.32లక్షలు

కొడకండ్ల, మార్చి 24 ప్రభాతవార్త :

పాలకుర్తి నియోజకవర్గకేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయహుండీ ఆదాయం రూ.15,32,767 సమకూరినట్లు ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. 2026 జనవరి 2 నుండి 2026 మార్చి 24వరకు భక్తులు హుండీలో సమర్పించిన 80రోజుల కానుకల ఆదాయాన్ని మంగళవారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ నిఖిల్ పర్యవేక్షణలో లెక్కించారు. మిశ్రమ బంగారం 2గ్రాముల110 మిల్లి గ్రాములు, మిశ్రమ వెండి 500గ్రాములు, యూఎస్ డాలర్ 01, ఇంగ్లాండ్ 01 (10పౌండ్స్) వచ్చినట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో గ్రామసర్పంచ్ కమ్మగాని విజయ, సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్, ఆలయ సిబ్బంది. శ్రీసోమేశ్వర, రాజరాజేశ్వరి సేవాట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

రఘునాథపల్లి, మార్చి 24 ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన తహసిల్దార్ అంతర్గత బదిలీలో భాగంగా నూతనంగా రఘునాథపల్లి తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన బైరెడ్డి రాజేష్‌రెడ్డిని మంగళవారం రామరాయని బంగ్లా గ్రామ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడమ కోమలత కనకరాజు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నూతన తహసీల్దార్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రఘునాథపల్లి మండల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీఇచ్చారు.

## టీబీ రహిత జిల్లాగా కృషిచేయాలి

రఘునాథపల్లి, మార్చి 24 ప్రభాతవార్త :



జనగామ జిల్లాను టీబీ రహిత జిల్లాగా చేయుటకు అందరూ కృషి చేయాలని జనగామ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు అన్నారు. మంగళవారం ప్రపంచ టీబీ డే సందర్భంగా టీవీ ముక్త భారత్ అభియాన్ 2.0 కార్యక్రమాన్ని రఘునాథపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఖిలాషాపురం ఉపకేంద్రంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శాగ కవిత అశోక్ అధ్యక్షతన జరిగిన జనగామ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు హాజరై మెడికల్ క్యాంపును ప్రారంభించారు. శిబిరంలో 228 మందిని పరీక్షించినట్లు తెలిపారు. మిగతా వారందరికీ స్థానిక వైద్యాధికారి డాక్టర్ బి.స్రవంతి ఆధ్వర్యంలో చికిత్స అందించారు. కార్యక్రమానికి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధీర్, డాక్టర్ అశోక్. డాక్టర్ కమల్ హాసన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిహెచ్ఎ రామ్ కిషన్, సూపర్ వైజర్ సుజనా. రజని, డాక్టర్ మానస, మధుశ్రీ, జిల్లా టీబీ కంట్రోల్ సూపర్ వైజర్లు, చంద్రారెడ్డి, శ్రీనివాస్, అంజుకుమార్, సుమన్, ఖలీల్, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా క్షయవ్యాధి నివారణ దినోత్సవం



కొడకండ్ల, మార్చి 24 ప్రభాతవార్త :

ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయవ్యాధి గురించి అవగాహన ర్యాలీని మండలకేంద్రంలో వైద్యసిబ్బంది నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించి వారిచే ప్రమాణం చేయించారు. అనంతరం మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మండల వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్తహీనత, కంటి పరీక్షలు చేశారు. అనంతరం పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా జయించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి జ్యోతి, డా.భారతి

## ఖాదర్‌పేటను సందర్శించిన కలెక్టర్

చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త



మండలంలోని ఖాదర్‌పేట గ్రామాన్ని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్ మంగళవారం సందర్శించారు. ఈ మేరకు గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉపాధి హామీ పనుల గురించి వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట ఇంచార్జ్ ఎంపిడివో ఆయేషా ఫర్వీన్, ఏపీవో అరుణ, గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్, ఉప సర్పంచ్ చాపల మధుకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామస్థులు పెండ్లి రాజేందర్, మెడీద లక్ష్మణ్, గూడ రమణ రెడ్డి, సిబ్బంది ఎల్లమ్మ, అంకూస్ పాల్గొన్నారు.

## మహిళలు స్వయంసాధికారత సాధించాలి




దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త

మహిళలు స్వయం సాధికారత సాధించినప్పుడే ఆ కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చెందుతాయని జడ్పీ సీఈవో, డీఆర్‌డీవో గూడూరు రామ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రశాంతి మండల సమాఖ్య, దుగ్గొండి కార్యాలయంలో కుట్టు శిక్షణ కార్యక్రమంకి విచ్చేసిన జడ్పీ సీఈవో, డీఆర్‌డీవో గూడూరు రామ్ రెడ్డి, అదనపు డీఆర్‌డీవో కందురు రేణుక దేవి, ఎంపిడివో లెక్కల అరుంధతి సందర్శించి పూర్తి నైపుణ్యంతో శిక్షణ తీసుకుంటే స్కూల్ యూనిఫామ్స్ తో పాటు ఇతర సంస్థల యూనిఫామ్స్ కూడా ఇప్పించడం జరుగుతుందని, మీకు కావలసిన రుణ సదుపాయం కూడా కల్పించడం కూడా జరుగుతుందని తెలిపారు. ఎన్ఏసీ కో ఆర్డినేటర్ రవీందర్, మాస్టర్ ట్రైనర్ సంధ్య రాణి, రమ, కవిత, ఏపీఎం ఈద రమేశ్ కుమార్, సి.సి లు కవిత, శారద, దుగ్గొండి మండలం, నల్లబెల్లి మండలం సభ్యులు, మండల సమాఖ్య సిబ్బంది అరుణ, రంజిత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టేషనరి వితరణ



దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రేబల్లె మూకాంబిక వరంగల్ ఫౌండేషన్ సభ్యుడుగర్నెపల్లి వీరేశలింగం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు స్టేషనరీని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జరుపుల భాస్కర్ మాట్లాడుతూ మూకాంబికా ఫౌండేషన్ వారి ఔదార్యాన్ని వీరేశలింగం చొరవను కొనియాడారు. దీనిని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్, దామెర శ్రీనివాస్, పేరబోయిన సురేష్, ఉపాధ్యాయులు శ్రీ సాయినాథరెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవూరలో స్మశాన వాటిక కోసం ధర్నా

పెద్దవూర మార్చి 24 ప్రభాత వార్త

మండల కేంద్రంలో స్మశాన వాటిక కు స్థలంకరువై ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామానికి చెందిన అట్టెం అన్నపూర్ణ సోమవారం రాత్రి చనిపోవడంతో మంగళవారం దహన సంస్కరణ ఎక్కడ చేయాలని ఆమె బంధువులు హైదరాబాద్ నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు దీనితో ట్రాఫిక్ స్తంభించిపోయింది తాసిల్దార్. ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై ప్రసాద్, పై అధికారులతో మాట్లాడిసర్పంచ్ చొరవతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు భవిష్యత్తులో స్మశాన వాటిక కు ప్రభుత్వ భూములు కేటాయించి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తహసిల్దార్ చెప్పారు.

# క్షయాని ముందే గుర్తిస్తే... నయం సాధ్యం...

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** క్షయ వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ‘క్షయ వ్యాధి ముక్త భారత్’ రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, ఎంపిక చేసిన గ్రామాల్లో విస్తృతంగా పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు కలిసి పనిచేస్తేనే క్షయ రహిత జిల్లాగా మారుతామని పేర్కొన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్‌రావు మాట్లాడుతూ, టీబీ ఒక బ్యాక్టీరియా వల్ల వ్యాపించే వ్యాధి అని, దగ్గు, తుంపర్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి సోకుతుందని చెప్పారు. 14 ఏళ్ల పైబడిన వారికి పరీక్షలు నిర్వహిస్తూ, ఎంపిక చేసిన 20 గ్రామాల్లో మొబైల్ ఎక్స్‌రే ద్వారా నిర్ధారణ చేస్తామని తెలిపారు. రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు వేగవంతంగా చేయాలి

గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి.
వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలు సిద్ధం చేయాలి.
అంగన్వాడి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి.
జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని, త్వరగా గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం గోవిందరావుపేట మండలంలోని ఎన్టీఆర్ కాలనీలో వివిధ దశలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని నర్సరీని, అంగన్వాడీ కేంద్రం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల కేంద్రం లో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న మొత్తం ఇండ్లు, ఇప్పటి వరకు ప్రారంభించినవి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు, మిగిలినవి ఏ.ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని ఆరా తీశారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. నర్సరీలలో పెంచే మొక్కలను వర్షాకాలం నాటికి నాటేందుకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పూల చెట్లతో పాటు పండ్ల చెట్లను నీడనిచ్చే చెట్లను పెంచే విధంగా చూడాలని, వర్షాకాలం నాటికి ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో చెట్లు నాటే విధంగా అవగాహన కల్పించాలని, చెట్లతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో సరిపడా మొక్కలను సిద్ధం చేస్తున్నామని ఆయన వివరించారు. అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే పాల ప్యాకెట్ పై ఉండే ముద్రణ తేదీలను గమనిస్తూ గడువు దాటిన వాటిని గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. పిల్లల ఎత్తు, బరువులను తరచు పరిశీలిస్తూ రక్తహీనతతో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలు శుభ్రంగా ఉండాలని, పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రీస్కూల్ బోధన లో భాగంగా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయాలని, పిల్లలు ఉత్సాహంగా ఉండేలా వాతావరణాన్ని కల్పించాలని, టీచర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ పి డి సూర్య నారాయణ, ఎం పి ఓ మమత స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాలల భద్రతపై అందరూ బాధ్యత వహించాలి

## మమత ఇంచార్జ్ ఎంపీడీవో

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** బాలల భద్రతపై అందరూ బాధ్యత వహించాలని ఇన్చార్జి ఎంపీడీవో మమతా అన్నారు. గళవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులందరూ హాజరై, పిల్లల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎంపీడీవో మమ త మాట్లాడుతూ, పిల్లలకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో విసిపిసి విలేజి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలనలను బలోపేతం చేస్తే సమస్యలు చాలా వరకు తగ్గుతాయని తెలిపారు. అందుకోసం ప్రతి నెల విసిపిసి సమావేశాలను నిర్వహించాలని, పిల్లలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే, 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) మరియు 112 నంబర్లకు ఫోన్ చేస్తే పిల్లల సమస్యలు పరిష్కారమవుతాయని, ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ లేబర్, బడి మానేసిన పిల్లలు (డ్రాప్ అవుట్ చిల్డ్రన్) వంటి సమస్యలపై చర్చించి, ప్రతి పిల్లవాడు పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోవిందరావుపేట మండలంలోని 18 గ్రామపంచాయతీలలో ఇప్పటికే 10 గ్రామపంచాయతీలలో విసిపిసి సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, పసర రెండవ ఎస్సై నాగరాజు, ఎం.ఈ.ఓ, దివాకర్, సూపర్వైజర్లు, డిసిపియు నుండి జ్యోతి, చైల్డ్ హెల్పర్ సూపర్వైజర్ విక్రమ్, హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్వైజర్, ప్రథమ్ ఎన్జీవో నుండి అనిల్, కిషోర బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాలను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

చిట్యాల, మార్చి 24, ప్రభాతవార్త 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేసేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధమవుతుండడంతో నల్గొండ జిల్లా చిట్యాల ను నియోజకవర్గ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకుడు చికిలంమెట్ల అశోక్ డిమాండ్ చేశారు. అధికారుల దృష్టికి తీసుకుపోవడం, వార్తాపత్రికల ద్వారా గత ప్రభుత్వాల దృష్టికి కూడా తీసుకెళ్లి డిమాండ్ చేసినట్లు తెలిపారు.

# ములుగు వార్త

# గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

## సివిల్ సప్లైస్ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త:** జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ సయ్యద్ షా ఫైసల్ హుస్సైని తెలిపారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉండటంతో గ్యాస్ సరఫరా యథావిధిగా కొనసాగుతోందని చెప్పారు. 23 మార్చి నాటికి 960 డొమెస్టిక్ సిలిండర్లు సరఫరా చేసినట్లు వెల్లడించారు. సరఫరాపై మానిటరింగ్ కమిటీ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందన్నారు. డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్‌గా వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే 47 సిలిండర్లను సీజ్ చేసి, 31 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరాలో సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 18004257109 ను సంప్రదించాలని సూచించారు.

# టూరిజం అభివృద్ధికి సమగ్ర నివేదికలు అవసరం

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త:** జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత శాఖలు సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. టూరిజం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చారిత్రక దేవాలయాలు, పురాతన కట్టడాలు, ఏటూరునాగారం-తాడ్వాయి అటవీ ప్రాంతాలు, రామప్ప ఆలయం, మేడారం, గోదావరి తీరం వంటి ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని సూచించారు. సమావేశంలో డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, కన్సల్టెంట్ ప్రొఫెసర్ పాండురంగారావు, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువులకు స్థానికంగానే మెరుగైన వైద్యం.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** నవజాత శిశువులకు జిల్లాలోనే మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుని, ఇతర ఆసుపత్రులకు తరలింపు లను తగ్గించా లని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, వార్డులను సందర్శించి వైద్య సేవలు, శుభ్రత, సదుపాయాలను పరిశీలించారు. కొనసాగుతున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వైద్య సిబ్బందిని అభినందించిన కలెక్టర్, అదనపు శిక్షణతో ఇంకా నాణ్యమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలకు తూట్లు

**1/59,1/70 చట్టాలకు విరుద్ధంగా నాన్ ట్రైబుల్ కి అక్రమ పట్టాలు**

**బడా బాబుల చేతివాటానికి అధికారుల దాసోహం...**

**అక్రమ పట్టా పాస్ బుక్కులు రద్దు చేయాలని డిమాండ్**

**గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్**



**ప్రభాత వార్త వాజేడు** భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలులో పొందుపరిచిన చట్టాలను రెవిన్యూ అధికారులు తూట్లు పొడుస్తున్నారని, గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ ఆరోపించారు. మంగళవారం వాజేడు తహశీల్దార్ శ్రీనివాస్ కి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములు గిరిజనేతరులు అక్రమ పట్టాలు పొందారని వాటిని రద్దు చేయాలని మెమోరాండం ఇచ్చారు. అనంతరం సంఘా నాయకులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఆ సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు ఎలాంటి భూబదలాయింపులు చెల్లవని 1/59,1/70 చట్టాలు స్పష్టంగా చెప్తున్నాయని అన్నారు. ఈ చట్టలు లేకపోతే ఆదివాసి ప్రజల ఉనికి ప్రశ్నార్థ కంగా మారుతుందని, 1/70 చట్టం రాజ్యాంగ బద్ధమైన అని సుప్రీంకోర్టు 1988లో స్పష్టం చేసిందని పేర్కొన్నరు. అయినప్పటికీ గిరిజన నేతలు భూస్వాములు ప్రభుత్వాలను అధికారులను లొంగ తీసుకొని 1/70 చట్టాన్ని రద్దు చేయించేందుకు విఫలయత్నం చేస్తూనే ఉన్నారని హేతువు పలికారు. అధికారులు బడా బాబుల చేతివాటానికి అలవాటు పడి అక్రమ పట్టాలు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. వాజేడు మండలం ఏడుచర్లపల్లి (జెడ్)లో సర్వేనెంబర్ 91 లో 8 ఎకరాలు ముత్తారం (జి) సర్వే నెంబర్ 15/2 లో 11 ఎకరాలు, 15/1 లో 1.30 ఎకరాల భూములు గిరిజనేతర్లకి పట్టా పాస్ బుక్ ఎలా మంజూరు చేస్తారని అధికారులని ఆయన సూటిగా ప్రశ్నించారు. జిల్లా అధికారులు పూర్తి పరిశీలన చేసి, అక్రమ పట్టాలు మంజూరు చేసిన అధికారులని వెంటనే సస్పెండ్ చేయాలని ఉన్నత అధికారులని కోరారు. ఏవైతే అక్రమ పట్టాలు మంజూరు చేశారో వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మునేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం అమలు చేయండి

**కలెక్టర్ కు విన్నవించిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్**




**మార్చి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** వృద్ధ తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టమును అమలు చేయండి అని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యార్ణ్యపురి గోపాలపురం హనుమకొండ జిల్లా ప్రతినిధుల ఉపాధ్యక్షులు నాగులుగా నరసయ్య ఆధ్వర్యంలో గౌరవ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ని వారి ఛాంబర్ లో కలుసుకొని సమస్త పక్షాన వినతిపత్రం సమర్పించి శాలువాతో సత్కరించారు. ప్రధానంగా కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరించాలని మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హైదరాబాదు వారు ఇచ్చిన గైడ్లెన్స్ అనుసరించి ప్రతి పోలీస్ స్టేషన్లలో వృద్ధ మిత్ర వృద్ధుల స్వచ్ఛంద కమిటీలను ఏర్పాటు చేయుట ద్వారా వృద్ధులపై నుంచి వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో పరిష్క రించుటకు ఈ వృద్ధ మిత్ర ద్వారా కౌన్సిలింగ్ చేయుటకు అవకాశం ద్వారా వృద్ధుల సమస్యలకు కుటుంబ పరంగా ఆర్థిక పరంగా సమస్యల పరిష్కా రానికి ఆయా పోలీస్ స్టేషన్లు కేంద్రంగా యుండునని వినతి పత్రముల ద్వారా తెలియజేయుట జరిగినది. అలాగే మంగళవారం సంస్థ పక్షాన హసన్పర్తి, కేయుసి, హనుమకొండ, సుబేదారి, మడికొండ పోలీస్ స్టేషన్లలో వృద్ధ మిత్ర సభ్యులను పరిచయం చేయుట జరిగిందని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలియజేశారు. వారి సేవలో వినియోగించు కొనుటకు సభ్యులు సిద్ధంగా ఉన్నారని వినతి పత్రంలో తెలియజేశామని ప్రభాతవార్తకు తెలియజేశారు. మరియు జిల్లా స్థాయి కలెక్టర్ గారి చైర్మన్ ఆధ్వర్యంలో 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2011 నియమాల్ని సమర్ధవంతముగా అమలు చేయుటకు జిల్లా అధికారులు మరియు సీనియర్ సిటిజన్స్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మూడు నెలలకు ఒక మారు సమావేశంలో చట్టం అమలు గురించి అన్ని ప్రభుత్వ శాఖలకు ఆ సమావేశంలో నిర్ణయాలు జరుగును. ఆ నిర్ణయాలను, ఆ తీర్మానాలను తూచా తప్పకుండా పోలీస్ శాఖలో కూడా అమలు చేయుటకు కమిషనర్ ని కోరడం జరిగిందని అన్నారు. మరియు పోలీస్ కమిషనరేట్ పరిధిలో వృద్ధులపై జరిగే అత్యాచారాలను వృద్ధులపై వచ్చే అనేక ఫిర్యాదులను వారి వేధింపులను వచ్చే సమస్యల సత్కార పరిష్కారమునకు కమిషన్ పరిధిలో విభాగాన్ని ఏర్పాటు చేయుటకు విజ్ఞప్తి చేయుట జరిగింది. సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైన తదనంతరము వృద్ధులలో అనేక మానసిక శారీరక అఘాయిత్యాలకు గురికావలసి వస్తున్నది, కుటుంబ సభ్యుల నిరాదరణ నిరాశక్తా కారణంగా వృద్ధులు ఆత్మహత్యలకు గురవుతున్నారు. కనుక దయచేసి వృద్ధులలో మనోధైర్యం కల్పించుట వృద్ధుల ఫిర్యాదులను సత్వర పరిష్కారం నకు తమరు స్వయంగా కలగజేసుకోవాలని ప్రతినిధులు కోరారని అన్నారు. తదనంతరము సెంట్రల్ డిసిపి దారా కవిత ని కూడా ఈ సందర్భంగా కలుసుకొని వారికి వయోవృద్ధులు ఎదుర్కొంటున్న ఈతి బాధలను వివరించి వయోవృద్ధులకు మనోధైర్యం భరోసా కల్పించాలి అని కోరామని అన్నారు. వారికి వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారం కోసం కోరామని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కి శ్రీ పరాభవ నామ సంవత్సర కొత్త సంవత్సర సందర్భంగా శాలువాతో సత్కరించారు. ప్రతినిధి వర్గంలో నాగులుగా నరసయ్య ఉపాధ్యక్షులు, తీరాల యుగంధర్ కార్యదర్శి, చిదురాల సత్యనారాయణ మార్క రవీందర్ గౌడ్ సంయుక్త కార్యదర్శి, గంగారపు యాదగిరి, తాడూరి లక్ష్మీనారాయణ, ఎలగందుని రమేష్, రాజమోళి, వర్ధినేని మలహాలరావు లు పాల్గొన్నారు. గౌరవ పోలీస్ కమిషనర్, సెంట్రల్ డిసిపి వయోవృద్ధుల పట్ల వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారని అన్నారు. వృద్ధుల డే కేర్ సెంటర్ జిల్లా పరిషత్ లో గల ఆవరణలో సెంటర్ ను సందర్శించవలసినదిగా తేరాల యుగంధర్ జిల్లా కార్యదర్శి మరియు కమిటీ సభ్యులు కోరారు.

# 30 రోజుల్లో అకౌంట్లో డబ్బులు జమ

**హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్**

**భీమదేవరపల్లి: మార్చి 24 (ప్రభాతవార్త)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంలో గౌరవెల్లి కెనాల్ కాలువలో భూములు కోల్పోతున్న రైతులకు రెవెన్యూ అధికారులు అవార్డు ఎంక్వైరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముల్కనూర్, ముత్తారం, మల్లారం మూడు గ్రామాలలో కెనాల్ నిర్మాణంలో 38 ఎకరాల భూములు కోల్పోతున్న రైతులు ఈ కార్యక్రమానికి హాజరైనట్లు హనుమకొండ ఆర్డీవో రమేశ్ రాథోడ్ తెలిపారు. అవార్డుకు సంబంధించి రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఇట్టి కార్యక్రమంలో తెలియజేయాలని రైతులకు సూచించడం జరిగిందన్నారు. అభ్యంతరాలను పరిష్కరించి 30 రోజుల లోపల రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. జనరల్ అవార్డు కింద మార్కెట్ వాల్యూ ప్రకారం రైతులకు పరిహారం ఇస్తున్నామని, ఒకవేళ రైతులు ఇచ్చే అవార్డుతో సంతృప్తి చెందకపోతే జిల్లా స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చన్నారు. మూడు గ్రామాలకు చెందిన రైతులందరూ దాదాపు వంద శాతం సహకరిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల తాసిల్దార్ రాజేష్, ఇరిగేషన్ డీఈఈ చైతన్య , సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

## రోడ్డుపక్క వ్యాపారులకి నోటీసులు ఇచ్చిన గ్రామపంచాయతీ



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:,** వెంకటాపురం మండల కేంద్రంలో ప్రధాన రహదారిని ఆనుకుని దుకాణాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు గ్రామ పంచాయతీ మంగళవారం నోటీసులు జారీ చేసింది. రహదారి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను వారం రోజుల్లోగా తొలగించాలని ఆదేశించింది. లేనిపక్షంలో పంచాయతీ చట్టం 2018 ప్రకారం ప్రజలకు, వాహనాలకు ఇబ్బంది కలిగించే దుకాణాలను అధికారులు స్వయంగా తొలగిస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు. వెంకటాపురం మెయిన్ సెంటర్, బస్టాండ్ సెంటర్, చేపల మార్కెట్ తదితర ప్రాంతాల్లో రోడ్డు పక్కనే కూరగాయలు, ఇతర వ్యాపారాలు నిర్వహించడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాల రద్దీతో పాటు ఇసుక లారీల సంచారం కారణంగా పరిస్థితి ప్రమాదకరంగా మారిందని ప్రజలు ఇటీవల గ్రామ సభలో ఫిర్యాదు చేశారు. శివాలయం నుంచి పెట్రోల్ బంకు వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసే అవకాశం ఉండగా, వచ్చే ఏప్రిల్ నెలలో ఇందుకు నిధులు విడుదలయ్యే అవకాశముందని అధికార వర్గాలు తెలిపాయి. ముందస్తుగానే వ్యాపారస్తులను ఖాళీ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే కూరగాయల మార్కెట్, ఆటో స్టాండ్‌లకు ప్రత్యేక స్థలాలు కేటాయించాలని ప్రజలు, వ్యాపారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే బస్టాండ్ వెనుక భాగంలో కానీ ప్రభుత్వ హాస్పటల్ దగ్గర కానీ సంత ఏర్పాటు చేయాలని దాని మూలంగా ఎటువంటి ట్రాఫిక్ సమస్య రాదని ప్రజలు కోరుతున్నారు

## ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృత నిశ్చయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోవిందరావుపేట్ లో జరుగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోని భాగంగా, స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలు స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని, ఈ క్యాంపు లలో గర్భిణీ స్త్రీలు, శిశువులు, కిషోర బాలికలు వృద్ధుల ఎక్కువ సంఖ్యలో వచ్చి వైద్య సేవల పొందాలని పిలుపునిచ్చారు. వైద్య సేవల కొరకై వచ్చిన రోగులను, వారికి అందుతున్న వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు. అక్కడి రోగులు అందుతున్న వైద్య సేవ పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఆయుష్ వైద్య సేవలు కూడా కావాలని కలెక్టర్ ను కోరారు. కేంద్రంలోని ల్యాబ్ టెక్నీషియన్ గదిని పరిశీలించి ప్రతిరోజు రోగులకు ఎటువంటి రక్త పరీక్షలు చేస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ ను, మందుల గదిని పరిశీలించి అన్ని రకాల మందులను సమకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ఓపి సేవల రోగుల సంఖ్యను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ డాక్టర్ అనూష పి హెచ్ ఎన్ లక్ష్మి శ్యామల జంపయ్య నీరజ శివాని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తా

**రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు**
**ముద్దసాని సహోదర రెడ్డి**
**హనుమకొండ జిల్లా**
**న్యాయవాదుల ఘన సన్మానం**



**మార్చి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తిలో కొనసాగుతున్న న్యాయవాదుల రక్షణ, సంక్షేమం కోసం కృషిచేస్తానని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది ముద్దసాని సహోదర్ రెడ్డి అన్నారు. హోరా హోరీగా జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి గెలిచిన ఏకైక నాయకుడు ముద్దసాని సహోదర్ రెడ్డి కి హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాలతో, ఫోటోలు బహుకరించి మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సహోదర్ రెడ్డి మాట్లాడుతూ 45 సంవత్సరాల నా న్యాయవాద వృత్తిలో ఎన్నో పదవులను అనుభవించి న్యాయవాదుల హక్కుల కోసం పోరాడానని, న్యాయవాదుల సంక్షేమం, రక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి న్యాయవాదుల సంక్షేమ నిధిని పెంచుతాననని, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ కోసం కృషి చేస్తానని, 41 సి ఆర్ పి సి వల్ల న్యాయవాదులతో పాటు సామాన్య ప్రజలకు చాలా నష్టం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వంలోని ఎమ్మెల్యే, మంత్రులతో చర్చించి 41 సి ఆర్ పి సి ఎత్తివేసేందుకు కృషి చేస్తానని, కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే వారు వృత్తిలో నిలదొక్కుకునేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ మాట్లాడుతూ వరంగల్ నుండి 11 మంది పోటీ చేయగా ఏకైక వ్యక్తి సహోదర్ రెడ్డి గెలిచి పోరాట జిల్లా వరంగల్ ప్రతిష్టను కాపాడాడని అన్నారు. తనకున్న అనుభవంతో రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్ కావాలని, రెండు తరాల న్యాయ వ్యవస్థకు సాక్షి గా నిలిచిన సహోదర్ రెడ్డి న్యాయవాదుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని అన్నారు. బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో మహిళా బార్ హాల్ లో జరిగిన సన్మానంలో సహోదర రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా నుండి మహిళలు కూడా బార్ కౌన్సిల్ కు పోటీ చేసి గెలవాలని, అందుకు నా సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త రవి, ఉపాధ్యక్షులు రమేష్, సంయుక్త కార్యదర్శి అంబేద్కర్, బార్ అసోసియేషన్ నాయకులు వేద కుమారి, స్వాతి, న్యాయవాదులు అంబరీష్ రావు, చిల్లా రాజేంద్రప్రసాద్, శ్యాం సుందర్ రెడ్డి, గంగాదర్ రావు, చిదంబర్ నాథ్, శ్రీధర్ రెడ్డి, చకిలం ఉపేందర్, సాయిని నరేందర్, నాగేంద్ర, కళకోట్ల నిర్మల జ్యోతి, రత్న మంజుల, సుశీల, స్వప్న, వనజ, పద్మావతి, టి సి సుజాత, జన్ను పద్మ, రజని, భాగ్య, రమాదేవి, అనిత, జన్ను ప్రభాకర్, సన్నీ, నారాయణ రావు, రాహుల్, లోకేష్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## హిందూ సమ్మేళన సమితి ఏర్పాటు

**హసన్ పర్తి, మార్చి 24, ప్రభాతవార్త**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశంలో ఆర్ ఎస్ ఎస్ మహానగర సంపర్క ప్రముఖ్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మంద శ్రీనివాస్ పాల్గొని సందేశం తెలిపారు. మంగళవారం జరిగిన ఈ సన్నాక సమావేశంలో హసన్‌పర్తి నగర బస్తి హిందూ సమ్మేళన సమితిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపాడు సమితి అధ్యక్షుడు తలకొక్కల సుభాష్ గౌరవ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి , గౌరవ సలహాదారులుగా గురుమూర్తి శివకుమార్, పాపిశెట్టి శ్రీధర్, కందుకూరి చంద్రమోహన్, కనుపర్తి కిరణ్ ,శీలం పృథ్వీరాజ్, ఆర్ పి. రెడ్డి , పుల్ల దుర్గారావ్, బొక్క కుమార్, ఉపాధ్యక్షులు తాళ్ల శ్యాంసుందర్ ,లింగారెడ్డి ,గంట నాగేష్, తాళ్ల సంపత్ దాట్ల సునీల్ ,మానుపాటి తిరుపతి, కోశాధికారి చెన్నూరి రవీందర్ ,సత్యారి సంతోష్, ప్రధాన కార్యదర్శులు పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరిశంకర్, కార్యదర్శులు వేల్పుల మహేందర్, నలిగేటి అనిల్ కుమార్ ,పాపిశెట్టి అభిలాష్, కర్ణ కంటి రాకేష్, ఇమ్మడి కరుణాకర్ ,మట్టెడ సుమన్, మారం తిరుపతి, కోడెం సందీప్ ,మోటం కిరణ్ కుమార్ లను నియమించినట్లు ఆయన తెలిపాడు. . ఏప్రిల్ 18వ తేదీన హసన్‌పర్తి ప్రాంగణంలో అంగరంగ వైభవంగా హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సమితి సభ్యులు తెలిపారు.

## తాగునీటి ఎద్దడి పై మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం

**ధర్మసాగర్ మార్చి 24 (ప్రభాతవార్త ):**



ప్రజా సమస్యే పరమావధిగా పరిష్కారమే బాధ్యతగా పనిచేస్తా నని సోమదేవరపల్లి సర్పంచ్ నాగుర్ల కృష్ణమూర్తి అన్నారు. సోమదేవరపల్లి గ్రామంలో 8వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిపై గ్రామ సర్పంచ్ నాగుర్ల కృష్ణమూర్తి అత్యంత వేగంగా స్పందించారు. ప్రజల ప్రాథమిక హక్కు అయిన నీరు అందకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు.ఈ సమస్యలో ఉన్న జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేస్తూ మంగళవారం సర్పంచ్ మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో గ్రామపంచాయతీలో ప్రత్యక్ష సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.కాలనీ వాసుల ఆవేదనను అధికారుల దృష్టికి తీసుకెళ్లి,యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పాలనలో ప్రతి ఒక్కరూ సమానమేనని 8వ వార్డు ప్రజల ఇబ్బంది నా సొంత ఇంటి ఇబ్బంది లాంటిదేనని అధికారుల సమన్వయంతో రేయింబవళ్లు శ్రమించి అయినా సరే,ప్రతి ఇంటికీ శుద్ధ జలాన్ని అందించడమే నా తక్షణ సంకల్పం అని సర్పంచ్ అన్నారు.గ్రామ అభివృద్ధిలో ఎవరినీ విస్మరించడం జరగదని కాలనీ ప్రజలందరూ అధైర్యపడవద్దని,సమస్య ఏదైనా పరిష్కార దిశగా అడుగులు వేస్తానని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ రామాంజనేయులు సోమదేవరపల్లి పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గ్రామ వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సర్పంచ్ అంగన్వాడి కేంద్రం సందర్శన

**ధర్మసాగర్ మార్చి 24( ప్రభాతవార్త ):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను ధర్మపురం సర్పంచ్ రమాదేవి రగోతం రెడ్డి మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గర్భిణీ స్త్రీలకు గర్భం దాల్చిన మొదటి రోజు నుండి 1000 రోజుల వరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి గర్భిణులకు,తల్లులకు బాలింతలకు వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తల్లులకు బాలామృతం కోడిగుడ్లు పంపిణీ చేశారు.అంగన్వాడి కేంద్రాల సిబ్బందితో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు.3 సంవత్సరముల నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా అంగన్వాడికి వచ్చే విధంగా ప్రోత్సహించాలని తల్లులకు సూచించారు. అంగన్వాడి టీచర్లు మార్త రుద్ర సుశీల ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ అభివృద్ధి తెలంగాణ భవిష్యత్తు ఎటు?

**హన్మకొండ బీజేపీ జిల్లా నాయకులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్**

**భీమదేవరపల్లి: మార్చి 24 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అత్యంత చర్చనీయాశంగా మారింది ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్. రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి ఎంతవరకు ఉపయోగపడుతుంది. తెలంగాణ మొత్తం అభివృద్ధి అవుతుందా. లేక ఒకే ప్రాంతం అభివృద్ధి చెందుతుందా. అనే ప్రశ్నలు ప్రజల్లో వస్తున్నాయి. ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ నుండి నేరుగా విజయవాడ వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుంది. అదేవిధంగా ఫ్యూచర్ సిటీ నుండి విజయవాడ మరియు బందర్ పోర్ట్ వరకు 12 లైన్లో భారీ రోడ్డు నిర్మాణానికి కూడా కేంద్ర ప్రభుత్వంను అనుమతులు కోరుతున్నారు. ఈ ప్రాజెక్టులు చేస్తే ఫీచర్ సిటీ అభివృద్ధి చాలా వేగంగా జరిగే అవకాశం ఉంది. కానీ ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం. ఫ్యూచర్ సిటీ నుండి విజయవాడకు డైరెక్టర్ రైల్వే లైన్ వేస్తే ఇప్పటివరకు ముఖ్యమైన రైల్వే జంక్షన్ గా ఉన్న కాజీపేట ప్రాధాన్యం తగ్గే ప్రమాదం ఉంది. వరంగల్ కాజీపేట మీదుగా వెళ్లే రైళ్ల సంఖ్య తగ్గే అవకాశం ఉందని ప్రజల్లో ఆందోళన వినిపిస్తుంది. ఇంక ముఖ్యమైన చర్చ ఏమిటంటే భవిష్యత్తులో అసెంబ్లీ సచివాలయం ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాన్ని ఫీచర్ సీటీ కీ తరలించే ఆలోచన కూడా ఉందా. ఈమధ్య విదేశీ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసినప్పుడు మీ కార్యాలయం ఫీచర్ సీటీ లో ఏర్పాటు చేయాలని సూచించినట్టు వార్తలు కూడా రావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ ను మూడు ముక్కలు చేయడం మూసినది అభివృద్ధి ప్రాజెక్టు వంటి నిర్ణయాలు చూస్తే రాబోయే కాలంలో హైదరాబాద్ పరిపాలన వ్యవస్థలో కూడా పెద్ద మార్పులు వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గల్లో చర్చ జరుగుతుంది. ఫ్యూచర్ సిటీ నిర్మాణం ఎవరు తప్పు పట్టారు. కొత్త నగరాలు రావాలి. పెట్టుబడులు రావాలి. పరిశ్రమలు రావాలి. కానీ అభివృద్ధి ఒకే ప్రాంతానికి పరిమితం అయితే ప్రాంతీయ అసమానతలు పెరుగుతాయి. తెలంగాణ ఏర్పడిన ప్రధాన కారణాలు ఒకటి ప్రాంతీయ అసమానతలు అదే పరిస్థితి మళ్ళీ రావద్దంటే అభివృద్ధి అన్ని ప్రాంతాలకు సమానంగా జరగాలి. వరంగల్ ఖమ్మం నిజామాబాద్ అదిలాబాద్ మహబూబ్నగర్ లాంటి జిల్లాల్లో కూడా పరిశ్రమలు ఐటి కంపెనీలు విద్యాసంస్థలు మోలిక వసతులు అభివృద్ధి చేయాలి. లేకపోతే తెలంగాణలో అభివృద్ధి ఒకే ప్రాంతానికి పరిమితం అవుతుంది. తెలంగాణ భవిష్యత్తు ఒక ఫ్యూచర్ సిటీలో కాదు అన్ని జిల్లాలలో అభివృద్ధి ఉండాలి. పృధ్వీరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన ముల్కనూర్ ఎస్సై రాజు

**భీమదేవరపల్లి: మార్చి 24 (ప్రభాతవార్త)**



తరచు ప్రమాదాలు జరుగుతున్న స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు. ఎల్కతుర్తి సిద్దిపేట రహదారి లో కొత్తపెల్లి ,గట్ల నర్సింగాపూర్, రాంనగర్ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సూచిక బోర్డులను వాహనధారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని వాహనదారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సంబంధించిన అన్నీ డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని తెలియజేసినారు . శోభన్ బాబు, సిబ్బంది ఉన్నారు.

## ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

**హసన్ పర్తి, మార్చి 25, ప్రభాతవార్త.**



హసన్ పర్తి మండల పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హసన్ పర్తి పోలీసులు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి తమ చిత్తశుద్ధిని చాటుకుంటున్నారు . నిత్యం జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు స్థానిక సీఐ వట్టె చేరాలు ఎస్సైలు దేవేందర్ , రవి ల పర్యవేక్షణలో మండల పరిధిలో మొత్తం 12 సైన్ బోర్డ్స్ ( హెచ్చరిక బోర్డులు) మంగళవారం నిత్యం ప్రమాదాలు జరుగు ప్రదేశాలలో ఏర్పాటు చేశారు. అత్యధికంగా ప్రమాదాలు జరిగే రోడ్డు నేషనల్ హైవే హనుమకొండ నుంచి కరీంనగర్ రోడ్డు పై 8 హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపాడు హనుమకొండ నుండి అంబాల వెళ్ళు రోడ్డులో 2 హెచ్చరిక బోర్డులు, ఓ ఆర్ ఆర్ వంగపాడు దగ్గర 2 హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపాడు . ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ హెచ్చరిక బోర్డుల ముఖ్య ఉద్దేశం వాహనదారులు హెచ్చరిక బోర్డులును గమనించి నెమ్మదిగా వెళ్లడం, అదేవిధంగా వాహనదారులు వారి వారి గమ్యస్థలాలను సురక్షి తంగా చేరుకోవడం అని తెలిపాడు. వాహనదారులు తమ విలువైన ప్రాణాలను కాపాడుకొనుటకు వ్యక్తిగత జాగ్రత్త తో పాటు, హెల్మెంట్, సీటు బెల్టు వంటి కనీస జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించాడు.

# సేంద్రీయ విధానములో డిమాండ్ ఉన్న పంటలు, కూరగాయలు పండించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

గీసుగొండ ప్రభాతవార్త.



మండలంలోని కొనాయమాకుల రైతువేదిక లో కలెక్టర్ , వ్యవసాయ అధికారులు రైతులకు 100 శాతము రాయితీ పై ఐదు రకాల కూరగాయల మినీ కిట్స్ (విత్తనాలు)టమాటా, పచ్చిమిరప ,బెండ ,తోటకూర, పాలకూర, కూరగాయల విత్తనాలు అందించడం జరిగినది. కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయల పంటలు బీన్స్ , బోడాకాకర, బ్రకోలి, పొట్లకాయ మొదలగు తీగ జాతి కూరగాయలు సేంద్రీయ విధానంలో సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ విధానంలో పంటల సాగు చేసి నేల ఆరోగ్యం కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా వెటర్నరీ అధికారి బాలకృష్ణ, జిల్లా ఫిషరీస్ అధికారి శ్రీపతి, మండల ఉద్యాన శాఖ అధికారి తిరుపతి ,మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ ,మండల ఉద్యాన విస్తరణ అధికారి వేణు, సర్పంచ్ వజ్ర రాజు ,రైతులు రహీం ,పోలీస్ శంకర్ రావు, రాజేశ్వర రావు ఇతరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదు

**అవగాహన తో క్షయ నిర్మూలన సాధ్యం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ సిటి మార్చి24 ప్రభాతవార్త



క్షయవ్యాధిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. క్షయ వ్యాధి ప్రాణాంతకం



కాదని అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా యెస్ వి కెన్ ఎండ్ టిబి అనే థీమ్ తో జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచుతూ, అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు తో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సికేఎం కాలేజ్ జంక్షన్ నుంచి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేట వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి కావడంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. అందుకే లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామం, వార్డు స్థాయిలో అవగాహన నిర్వహించి, చికిత్సలు అందించాలని అధికారులను ఆదేశించారు. క్షయ రోగులకు పోషణ అభియాన్ కింద అందాల్సిన ఆర్థిక సహాయాన్ని సమయానికి అందించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో 1263 క్షయ కేసులు నమోదయ్యాయని, ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 298 కేసులు నమోదైనట్లు తెలిపారు. క్షయ రోగులకు సమయానికి మందులు, అవసరమైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కావేటి కవిత, రాజు సురేష్, జోషి, బస్వరాజ్ కుమారస్వామి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి, డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, క్షయ నియంత్రణ సిబ్బంది, జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మేధా నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చట్ట ప్రకారం భూమి కొనుగోలు చేశాము

**కొంతమంది కావాలనే తప్పుడు**

**సమాచారం ఇస్తున్నారు**

**భయభ్రాంతులకు గురి చేస్తున్న**

**వారి నుండి కాపాడండి**

**వరంగల్ ఆర్డిఓ కు వినతిపత్రం**

**అందించిన రైతులు**

పర్వతగిరి మార్చి24 ప్రభాతవార్త



వరంగల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో కు పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామానికి చెందిన రైతులు వినతి పత్రం అందించారు. సదరు గ్రామ కంఠం భూమి 1952 నుండి 1971 వరకు రిటైర్డ్ కల్నల్ మురళీధర్ రావు ఆధీనంలో ఉందని తెలిపారు. అనంతరం 1971లో పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన చిదురాల ఉపేందర్ ఖరీదు పూర్వకంగా కొనుగోలు చేసిన ఈ భూమిపై చిదురాల ఉపేందర్ కుటుంబానికి సంపూర్ణ హక్కులు ఉన్నట్లు 2018లో కోర్టు తీర్పు వెలువరించింది. అలాగే పోలీస్ రక్షణ ఉత్తర్వులు కూడా జారీ చేయబడ్డాయి. 2007లో కొద్దిమంది (సుమారు 14) ఇబ్బందికి గురి చేయగా వారిపై సివిల్ దావా వేసి 2018 లో చిదురాల ఉపేందర్ కుటుంబ సభ్యులకి అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే ఇటీవలి కాలంలో కొంతమంది వ్యక్తులు రాజకీయ ప్రేరేపనలతో అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తున్నారు. మా స్వాధీన హక్కుల్లో అక్రమంగా జోక్యం చేసుకుంటూ మమ్మల్ని భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. కోర్టు తీర్పు ద్వారా రిజిస్ట్రేషన్ అయిన గ్రామ కంఠం భూమిని ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన ప్లాట్లపై అక్రమ జోక్యాలను నిలిపివేసి రక్షణ కల్పించాలని ఆర్డీవోకి విజ్ఞప్తి చేసినట్లు రైతులు తెలిపారు. విచిత్రం ఏమిటంటే గ్రామ కంఠం భూమి అమ్మకం కొనుగోలు సమయంలో సాక్షి గా సంతకం చేసిన వ్యక్తి, కొంతమంది వ్యక్తులతో కలిసి కొనుగోలు దారులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాట్స్ వినియోగదారులు మాలోతు పటియా నాయక్ మాలోతు లక్ష్మణ్ పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ డిగ్రీ హోల్డర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## రాజు మృతి పట్ల పోలీస్ స్టేషన్ ఎదుట లాదెళ్ల గ్రామస్తుల ధర్నా

గీసుగొండ ప్రభాతవార్త .



గీసుగొండ పోలీస్ స్టేషన్ ఎదుట గొర్రెకుంట గ్రామస్తులు ఈరోజు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఆరు నెలల క్రితం బి ఆర్ ఎస్ కు చెందిన రాజు మొగిలిచర్లలో అనుమానాస్పద స్థితిలో మరణించిన విషయం తెలిసిందే. ఈ మృతిని పోలీసులు గుండెపోటుతో మరణించాడని నిర్ధారణ చేయగా కుటుంబం , గ్రామస్తులు ఇది సహజ మృతి కాదు అని ఒక పథకం ప్రకారం చేసిన హత్య అని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాజు మృతి పై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సి పి, డి జి పి కి ,హ్యూమన్ రై ట్స్ కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది .రాజు ది ముమ్మాటికి హత్యేనని నిజ నిర్ధారణ చేయాలని ఆరోపిస్తూ గీసుగొండ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాచేపట్టారు .ఈ ధర్నాను ఏ సి పి వెంకటేష్ ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు వస్తేనే రాజు మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయని కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి విరమింప చేశారు. ఈ రిపోర్టును బట్టి కుటుంబ సభ్యులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

## తిట్టి బెదిరించిన కేసులో ఐదుగురు రిమాండ్

ప్రభాతవార్త పర్వతగిరి:

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామం అల్లాడి రమేష్, తండ్రి నరసయ్య, 37 సంవత్సరాలు ,ముదిరాజ్ ,వ్యవసాయం, ఆర్/ఓ. గోపనపల్లి ఫిర్యాదిని కొలిపాక మధు (34 స్సు)సూర అశోక్ (45 స్సు), సూర రమేష్ (40 స్సు)భూస నరేష్ (30)సురరాజు (39 స్సు)అనువారు కుల బహిష్కరణ చేసి తన వద్ద 50 వేల రూపాయలు డిపాజిట్ పెట్టించి , అట్టి డబ్బులు ఖర్చు చేసి ఇష్టం వచ్చినట్లు నానా బూతులు తిట్టి బెదిరించిన విషయంలో పర్వతగిరి పోలీసు వారు కేసు నమోదు చేసి పై ఐదుగురిని రిమాండ్ చేయనైనదని పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్ గారు తెలియజేశారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేద్దాం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త :



తెలంగాణా రాష్ట్ర 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేద్దాం అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలోని కమిటీ హాల్‌లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సారథ్యంలో నిర్వహించిన విభాగ అధిపతులు, ప్రిన్సిపాల్‌ల సమావేశంలో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విశ్వవిద్యాలయం నిర్వహించవలసిన అంశాలను ప్రస్తావిస్తూ, విభాగాలు, కళాశాలలు ప్రధాన భూమిక వహించాలి అని కోరారు. విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలలో విశ్వవిద్యాలయ అధ్యాపకులుగా కెరీర్‌పై, వ్యక్తిత్వ వికాసంపై, ఉన్నత విద్య అవకాశాలపై, మార్కెట్, టెక్నాలజీపై వస్తున్న మార్పులపై అవగాహనా, శిక్షణ ను తమ బోధనా సిబ్బంది, ఒప్పంద అధ్యాపకుల, పార్ట్ టైం అధ్యాపకుల తో కల్పించాలనిసూచించారు. కార్యక్రమంలో విభాగ అధిపతులు, ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

## నెట్‌బాల్ పోటీలకు సాన్‌మారియా విద్యార్థులు



జనగామ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు పట్టణంలోని సాన్‌మారియా పాఠశాల విద్యార్థులు గోలి ప్రసన్న, గిరిమల్లె సమృద్ధి, వల్లల రిత్విక ఎంపికయ్యారు. ఈనెల 27నుంచి 29 వరకు ఉత్తరప్రదేశ్‌లో జరగబోయే 38వ జూనియర్ నెట్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటున్నారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కోచ్ రవి, నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామస్వామి, వెంకటేశ్వర్లు, డైరెక్టర్ జగన్‌మోహన్ రెడ్డి, మేరీ నీరజ, ప్రిన్సిపాల్ రాధా కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శిబు చక్రవర్తి, మేనేజర్ మధు, చీఫ్ కో-ఆర్డినేటర్ శిల్ప, కో-ఆర్డినేటర్ రోషన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులని అభినందించారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని డిపోమేనేజర్‌కు వినతి



జనగామ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :

జనగామ బస్సుడిపో నుండి రఘునాథపల్లి మండలంలోని కోడూరు గ్రామానికి బస్సురాకపోకలు నిలిచిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం కోడూరు గ్రామసర్పంచ్ గోడిశాల లలిత సోమయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి జనగామ డిపో మేనేజర్ స్వాతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతకాలంగా బస్సురాకపోకలు బంద్ కావడంతో విద్యార్థులు, కూలీలు, నిత్యం పట్టణానికి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నామని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ స్వాతి సమస్యను పరిష్కరించి వీలైనంత త్వరగా కోడూరు గ్రామానికి బస్సుసౌకర్యం కల్పిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ గొరిగ భాస్కర్, ఉపసర్పంచ్ చాగంటి యాదగిరి, వార్డుసభ్యులు భాషపాక మధు, కౌడవీరేష్, భాష పాక మణికుమార్, దుబ్బాక అజిత్, చిట్యాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నోరు తెరిస్తే అన్నీ అబద్దాలే..!



కొడకండ్ల, మార్చి 24 ప్రభాతవార్త :

త:కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలు మాట్లాడుతున్నారని, ప్రతీసారి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మసిపూసి మారేడు కాయ చేస్తున్నారని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు రామోజీ అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలను పునరావృతం చేస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. 2023 డిసెంబర్ నుంచి 2026 ఫిబ్రవరి వరకు సుమారు 3.47 లక్షల కోట్లు రూపాయలు అప్పులు తీసుకుని, అందులో 3.30లక్షల కోట్లు రూపాయలు వడ్డీలకు చెల్లించామని, కేవలం 17వేల కోట్లు రూపాయలు మాత్రమే ఖర్చు చేశామని చెప్పడం అసత్యమన్నారు. సంక్షేమ పథకాల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలకు నిజాలు చెప్పి గత ప్రభుత్వం తీసుకొచ్చి పథకాలను పునరుద్ధరించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలలో రాష్ట్ర ప్రజలందరినీ కాంగ్రెస్ పార్టీ నిలువునా ముంచిందన్నారు. బడ్జెట్ పూర్తిగా అసంపూర్తిగా ఉందని, ఈ బడ్జెట్ డొల్లఅన్నారు. సమావేశంలో అభిమాన్ గాంధీ నాయక్, రాము, ,వెంకటేశ్వర రావు, కె.సత్యనారాయణ, మేటి సోమరాము లు, వెంకట్ నారాయణ, మండల, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## పూర్తయిన అంగడి వేలం

కొడకండ్ల, మార్చి 24 ప్రభాతవార్త :

కొడకండ్లలోని అంగడి వేలం పూర్తయ్యిందని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ అధ్యక్షతన మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో శేషాద్రిసూరి ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిసిందన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం రూ.2,44,200లను నిర్ణయించగా రూ.2,49,200లను వేలంపాట ద్వారా ఎండీ షమీమ్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో కంటే రూ.18వేలు ఎక్కువగా గ్రామ పంచాయతీకి వచ్చినట్లు తెలిపారు. అంగడిలో కనీస సౌకర్యాలను మెరుగు పరుస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఉడుత ఆంజనేయులు, వార్డ్ సభ్యులు వంశీ, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## శ్రీసీతారాముల కళ్యాణానికి శరవేగంగా పనులు

రఘునాథపల్లి, మార్చి 24 ప్రభాతవార్త :



రఘునాథపల్లిలోని దొడ్డుగుట్ట వద్దగల శ్రీ అయోధ్య రామాలయం వద్ద ప్రతిఏటా నిర్వహించినట్టుగానే ఈనెల 27న జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్, పాశం రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్‌ల సహకారంతో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయంవద్ద పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. శ్రీ సీతారాముల కళ్యాణానికి గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారామచంద్రస్వామి కృపకు పాత్రులై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్తలు కోరుతున్నారు. అదేవిధంగా స్థానిక గ్రామపెద్దలు కొంతమంది కలిసి కళ్యాణ అనంతరం దేవాలయ ప్రాంగణంవద్ద మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు సైతం జరుగుతున్నట్టు తెలుస్తుంది. నేడు గ్రామపంచాయతీ కార్యాలయంవద్ద ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్‌ల చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణ ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్నట్టు ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు.

## బచ్చన్నపేట అంగడివేలం ఆదాయం రూ.9.37లక్షలు




బచ్చన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రం అంగడి(సంత)వేలం పాటలు గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ అల్వాల నరసింగరావు అధ్యక్షతన అధికారులు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన అంగడి వేలంపాటలో పశువులసంత వేలంను గత ఏడాది రూ.5.18లక్షలకు గాను ఈ ఏడాది 5.67లక్షలకు మంచాల వినయ్ దక్కించుకున్నారు. తైబజార్ వేలం పాట గత ఏడాది రూ.2.55లక్షలకుగాను ఈ ఏడాది దాచేపల్లి మల్లేశం 3.81లక్షలకు దక్కించుకున్నారు. డక్కా వేలంపాటను రూ.27వేలకు దక్కించుకోగా, ఈ ఏడాది వేలంలో 52వేలకు ఎమ్‌డీ అజీమ్ దక్కించుకున్నారు. ఈ వేలంపాట హక్కుదారులుగా మార్చి చివరి వారం నుండి 2027మార్చి వరకు వేలం పాటాదారులకు హక్కు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్, సర్పంచ్ నరసింగరావు, పంచాయతీ సిబ్బంది చక్రధర్, అశోక్, మురళి, వేలంపాట దారులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ ర్యాలీ

జనగామ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :

ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూపార్కు నుంచి బస్టాండ్ క్రాస్‌రోడ్డువరకు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.మల్లికార్జున రావు జెండా ఊపి ప్రారంభించారు. క్షయవ్యాధి నిర్మూలనలో ప్రజల అవగాహన అత్యంత ముఖ్యమని, ప్రారంభదశలోనే గుర్తింపు, పూర్తిచికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నిర్ధారణ చికిత్స సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో క్షయవ్యాధిపట్ల చైతన్యం పెంపొందించి, సమయానికి వైద్యసేవలు పొందేలా ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించడం జరిగిందన్నారు. ర్యాలీలో డాక్టర్ అశోక్‌కుమార్, టీబీ ప్రోగ్రాం ఆఫసర్, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ శ్యామ్‌కుమార్, డాక్టర్ కమల్‌హస్సన్, డెమో ప్రభాకర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.





# జనగామ వార్త



## జనాభా లెక్కింపుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనాభా లెక్కింపు ప్రక్రియపై టెక్నికల్ అసిస్టెంట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. మంగళవారం జనగణన-2027 ఫేస్ 1 గృహాల జాబితా, గృహ గణన (హెచ్ఎల్ఓ) నిర్వహణలో భాగంగా నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్లు, జనాభా లెక్కలఛార్జ్ క్లర్క్‌లకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్లో మూడురోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై నూతనంగా ఎంపికైన వారికి జనగణనపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో ప్రతీ వివరాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, అలాగే టెక్నికల్ అసిస్టెంట్లు సాంకేతిక పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని, అలాగే జనగణన నిబంధనలపై పూర్తిఅవగాహనతో తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సీపీఓ చినకోట్యానాయక్, జెడి హైదరాబాద్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

జనగామ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :



ధాన్యం కొనుగోలు నిర్వహణ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టంచేశారు. ధాన్యంకొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ, మార్కెట్, రవాణా, గ్రామీణాభివృద్ధి, కో-ఆపరేటివ్ తదితరశాఖల అధికారులతో మంగళవారం అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మినీ కాన్ఫరెన్స్‌హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాలకు వచ్చేధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలన్నారు. అన్నికేంద్రాల్లో ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కేంద్రాలకు ఏరోజు వచ్చేధాన్యం అదేరోజు కొనుగోలు జరిగి ట్యాగ్‌చేసిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు వారిధాన్యాన్ని ఏరోజు తీసుకురావాలో వ్యవసాయ అధికారులు తప్పకుండా టోకెన్‌ల ద్వారా తెలియజేయాలన్నారు. అలాగే టార్పాలిన్లు, ధాన్యాన్ని తూర్పారపట్టే యంత్రాలు, గన్నీ సంచులు, వెయింగ్ మెషీన్‌లు, తదితరాలు పరికరాలు అన్నీ కొనుగోలు కేంద్రాలలో సరిపడా అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన బృందాలచే ఆకస్మిక తనిఖీలు చేయించి కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ వసంత, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ, డీఎం సీఎస్ హతీరాం, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్ ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం డి లిమిటేషన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి



నర్సంపేట,మార్చి 24,ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం డి లిమిటేషన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి అని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో గతంలో గూడూరు కొత్తగూడ మండలాలు ఉండేవి కానీ కొంతమంది అగ్రవర్ణాలు కుట్రపల్లి పైన రెండు మండలాలను తొలగించి నెక్కొండ చెన్నారావుపేట దుగ్గొండి నల్లబెల్లి ఖానాపురం నర్సంపేట మండలాలను కలిపి జనరల్ స్థానంగా గుర్తించారన్నారు.కానీ వారి స్వార్థంతో నర్సంపేట నియోజకవర్గం 20 సంవత్సరాల క్రితమే ఎస్టీ రిజర్వుడ్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది దానిని కొంతమంది తమ రాజకీయ స్వలాభం కోసం కాకుండా చేశారు. గిరిజనుల చేత పరిపాలన జరిగేటువంటి నియోజకవర్గం జరగనివ్వకుండా ఆపడం వలన ఈరోజు నర్సంపేట నియోజకవర్గంలోని గిరిజనులు చట్టసభలలో వెళ్లకుండా అడ్డుకున్నారు లంబాడి గిరిజనులు రాజకీయంగా ఎదగకూడదని ఉద్దేశంతో కుట్రపన్ని తద్వారా ఈ నియోజకవర్గంలోని దాదాపుగా 23 శాతం ఉన్నటువంటి లంబాడి గిరిజనులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగలేకపోయారన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నర్సంపేటను డి లిమిటేషన్ లిస్టులో ఉండే విధంగా కేంద్ర డి లిమిటేషన్ కమిటీని కోరుతున్నా మన్నారు. ఇట్టి విషయాలపై నర్సంపేట నియోజకవర్గంలోని లంబాడి గిరిజనులు విద్యార్థి మేధావులు నిరుద్యోగ యువకులు, ద్యోగులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు మరియు కర్షక కార్మికులు వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్నటు వంటి ఉద్యోగులు పై వారి అందరితో త్వరలో నర్సంపేటలో ఒక వేదికపై చర్చ గోష్టి కార్యక్రమం లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని పిలుపునిస్తున్నామన్నారు.




## స్వాతంత్ర్య వీరుల జయంతి వేడుకలు



చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామంలో మంగళవారం ఉదయం దేశ స్వాతంత్ర్య వీరుల జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల 95వ వర్థంతి వేడుకలను పురస్కరించుకొని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ ఆధ్వర్యంలో జాతీయోద్యమ అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు మాట్లాడుతూ నాడు బ్రిటీష్ పాలకులను ఎదురించి ఉద్యమించిన వీరులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి జాతీయ వీరుల ఆకాంక్షలకు భిన్నంగా హిందూమతోన్మాద సంస్థలను ప్రోత్సహిస్తున్నారన్నారు. కేంద్రం అవలంబిస్తున్న విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బుర్రి కుమారస్వామి, పైస కుమార్, చెరుపల్లి సాంబయ్య, తిరువూరు రమేష్, వంశీ, అక్షయ్, జగన్, అజయ్, రంజిత్, రవి, హర్షవర్ధన్, దినేష్ తదితరులు ఉన్నారు.

## ఉచిత కూరగాయల విత్తనాల కిట్లను పంపిణీ

నర్సంపేట,మార్చి 24,ప్రభాతవార్త



ఉచిత కూరగాయల విత్తనాల కిట్లను మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సంపేట పాలాయి శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.మంగళవారం నర్సంపేట మండలం గురజాల రైతు వేదికలో,ఉద్యానవన శాఖ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నర్సంపేట పాలాయి శ్రీనివాస్ చేతుల మీదుగా పలువురు రైతులకు 100 సబ్సిడీ పైన ఐదు రకాల కూరగాయల విత్తనాలు( టమాట, పచ్చిమిర్చి, బెండ, తోటకూర, పాలకూర) ఉన్న కూరగాయల విత్తనాల కిట్లను అందించడం జరిగింది.ఈ సందర్భంగా పాలాయి శ్రీనివాస్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంపొందించుట ప్రోత్సహించుట కొరకు, ఉచితంగా కూరగాయల విత్తనాల కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఇట్టి సదవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకొని,ప్రత్యామ్నాయ, సుస్థిర వ్యవసాయాన్ని అలవర్చుకోవాలి అని అన్నారు.ఈకార్యక్రమంలో నర్సంపేట మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్,గురిజాల వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్,సర్పంచ్ గురజాల చంద్రావు,ఉప సర్పంచ్, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి ,రైతులు రాజేందర్,రమేష్ , బిక్షపతి,బండారి వెంకన్న,నాదెపు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## 26న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

నర్సంపేట,మార్చి 24,ప్రభాతవార్త



పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్‌యు డిమాండ్‌చేశారు.మంగళవారం నర్సంపేట డివిజన్‌లోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన విద్యార్థి సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుగ్రం అజయ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పూర్తి స్థాయిలో విడుదల చేయలేని సందర్భంగా మార్చ్ 26 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గుగ్రం అజయ్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో విడుదల చేయకుండా అర, కొర బడ్జెట్లను విడుదల చేసి చేతులు దులుపుకున్న పరిస్థితి మన రాష్ట్రానికి ఉందని వారు మండిపడ్డారు.ఇప్పటికే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని అంతేగాక ఇంటర్,డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని ఇందువల్ల ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ ,డివిజన్ కమిటీ సభ్యులు సుభాచేంద్రబోస్, రాకేష్, నందిని,అజిత్, వంశీ రాజు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర, సాంకేతిక రంగాలలో వస్తున్న విజ్ఞానాన్ని విద్యార్థులు తెలుసుకోవాలి



నర్సంపేట,మార్చి 24,ప్రభాతవార్త

శాస్త్ర, సాంకేతిక రంగాలలో వస్తున్న విజ్ఞానాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని ఇస్రో మాజీ శాస్త్రవేత్త రఘువర్మఅన్నారు.విద్యార్థులలో వైజ్ఞానిక రంగాలలో వస్తున్న వివిధ విజ్ఞానాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట నందు ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు అధ్యక్షతన ఒక రోజు సెమినార్ కార్యక్రమం 9వ, 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇస్రోలో పనిచేసిన మాజీ శాస్త్రవేత్త రఘు వర్మ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థులకు భారతీయ అంతరిక్షం లో జరిగే వివిధ కార్యక్రమాలను వివరించారు. అంతరిక్షం లోకి పంపే వివిధ శాటిలైట్లు, వాటిని పంపే వివిధ వాహక నౌకల వివరాలను, వాటిలో పాల్గొనే వివిధ విభాగాలను విద్యార్థులకు పిపిటి విధానంలో చూపించారు.ఈ లాంటి విజ్ఞానాన్ని విద్యార్థులకు భవిష్యత్ లో ఉపయోగ పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో విజ్ఞాన శాస్త్రం ఉపాధ్యాయులు సురేష్ కుమార్,రవీందర్ రెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నర్సంపేట,మార్చి 24,ప్రభాతవార్త


పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తడి చెత్తను పొడి చెత్తను వేరు వేరుగా చెత్తబండిలో వేయాలని 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం 10 వార్డులో తడి చెత్త పొడి చెత్త పై వార్డు ప్రజలకి అవగాహన కల్పించారు.ఈసందర్భంగా 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలు మోరీలలో చెత్తాచెదారము తినుబండారాలు వాడి పడేసిన పేపర్ ప్లాస్టిక్ కాగితాలు పాత చీరలు బట్టలను వేయవద్దని దానివల్ల మురికి నీరు నిలిచిపోతుందని తద్వారా దోమలు ఈగలు పెరిగి జబ్బులు వచ్చే పరిస్థితి ఉంటుందని ప్రజలకు తెలిపారు.మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనదేనని అలాంటి ఆలోచనలు కలిగి ఉండాలని కోరారు.చెత్త సేకరణ కోసం మున్సిపాలిటీ పారిశుద్ధ బండి వస్తుందని ఆబండిలోనే తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వెయ్యాలని రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ చెత్త వెయ్యకూడదని చెత్త బండి సమయానికి రాకపోతే అధికారులకు ఫిర్యాదు చేయాలని లేదా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు.చెత్తను ఇంట్లో వాడి పాడైపోయిన తినుబండారాలు కూరగాయలను మనం నిర్లక్ష్యంగా ఎక్కడపడితే అక్కడ పడేయడం ద్వారా కోతులు కుకలు సర్వ విహారం చేస్తున్నాయని పరిసరాలు అపరిశుభ్రతకు కారణం అవుతుందని అలా జరగకుండా



ఉండాలంటే ఇది మున్సిపాలిటీ అధికారులు లేదా కౌన్సిలర్ ప్రజాప్రతినిధులు ఒక్కరి బాధ్యతే కాదని ఇది అందరి బాధ్యత అని అన్నారు.కావున ప్రజలందరూ కూడా దీనికి సహకరించి వార్డు పరిశుభ్రతగాను ఉండేలా చూడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ ముదురుకోల నవీన్, 10 వార్డు ఆఫీసర్ రహీం పాషా, శానిటరీ జవాన్ భరత్, శిశి సువర్ణ,‌ కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు కొలువుల వెంకట్,మహిళలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ

నర్సంపేట,మార్చి 24,ప్రభాతవార్త



9వ వార్డులో మంగళవారం ఇందిరమ్మ చీరలను మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్,స్థానిక వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి ప్రవళిక సందీప్,మున్సిపల్ అధికారులు,స్వయం సహాయక సంఘ సభ్యులు,9వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో ఇందిరమ్మ చీరలు పంపిణీ

నర్సంపేట,మార్చి 24,ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, వార్డులోని మహిళలకు స్థానిక వార్డు



కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ చీరలను పంపిణీ చేశారు.వార్డులోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘ సభ్యులు,26వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

-ఇందిరా మహిళా క్యాంటిన్

నిర్వహణపై కీలక ఆదేశాలు..!

మహదేవపూర్, మార్చి 24, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మంగళవారం మహాదేవపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కొనసాగుతున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ముఖాముఖి మాట్లాడి, వారు నేర్చుకుంటున్న నైపుణ్యాలను



అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు స్వయం ఉపాధి పొందేలా మెలకువలు నేర్చుకోవాలని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా క్యాంటీన్‌ను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. గతంలో ఈ క్యాంటీన్‌ను నడిపిన నిర్వాహకులు ప్రస్తుతం మానివేసినట్లు గుర్తించిన ఆమె, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే వారి స్థానంలో కొత్త నిర్వాహకులను నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా సమర్థవంతంగా క్యాంటీన్ నడిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాబు, జిల్లా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్, మహాదేవపూర్ ఎంపీడీఓ రవీంద్రనాథ్, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, మరియు ఐకేపీ ఏపీఎం తదితర అధికారులు పాల్గొన్నారు.




## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమాన

చిట్యాల, మార్చి 24 ప్రభాతవార్త:




రేగొండ మండలం కనపర్తి గ్రామానికి చెందిన మునిగాల రమేష్ (45) మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో రెండు రోజులు జైలు శిక్ష, జరిమానా మునిగాల రమేష్ విధించినట్లు ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు . కనపర్తి గ్రామానికి చెందిన మునిగాల రమేష్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడినట్లు చెప్పారు. నిందితుడిని కోర్టుకు హాజరుపరచగా భూపాలపల్లి ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జడ్జి దిలీప్ నాయక్ రెండు రోజుల సాధారణ జైలు శిక్ష, రూ2100 నగదు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం ఉంటుందని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.

## వేములపల్లిలో ఆరోగ్యలక్ష్మి కమిటీ మెంబర్స్ ఎన్నిక

మొగుళ్లపల్లి, మార్చి24, ప్రభాత వార్త:



మండలంలోని వేముల పల్లి గ్రామంలో మంగళవారం అంగన్వాడీ సెంటర్లలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాదవి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఆరెల్లి రమేష్ అధ్యక్షతన ఆరోగ్యలక్ష్మి మ కమిటీ మెంబర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు ఐసిడిఎస్ సేవల గురించి చర్చించుకోవడం ఆరోగ్యలక్ష్మి మ కమిటీ ముఖ్య ఉద్దేశమన్నారు. గర్భిణీ బాలింతలు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని పాలు, గుడ్డు తప్పనిసరిగా తినాలన్నారు. దీని ద్వారా కడుపులోనీ బేబీ పూర్తిగా శారీరకంగా మానసిక ఎదుగుదల బాగుంటుందని, ఆరు నెలల నిండిన పిల్లలకి తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం పద్ధతుల గురించి వివరించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సీమంతం మరియు పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనం కేసులో ఒకరికి జైలు శిక్ష

మొగుళ్లపల్లి, మార్చి24, ప్రభాత వార్త:

బైక్ దొంగతనం కేసులో ఒకరికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన రాయిశెట్టి లింగయ్య తన మోటర్ సైకిల్ ను గత సంవత్సరం జూలై నెల 6వ తేదీన రాత్రి ఇంటి ముందు పార్క్ చేయగా బైక్ ను గుర్తు తెలియన వ్యక్తులు దొంగతనం చేశారని జూలై 7వ తేదీన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితుడు కంది నాగారాజు దోషిగా తేలగా, మంగళవారం న్యాయస్థానం తీర్పు వెలువరించి అతనికి 7 నెలల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.100/ జరిమానా విధించారు.

## మహదేవపూర్‌లో దారుణం..!

-5 ఏండ్ల చిన్నారిపై ఇద్దరు మైనర్ల లైంగిక దాడి..

-పాఠశాల ఆవరణలోనే అఘాయిత్యం...

-అస్వస్థతతో ఆసుపత్రికి చేరిన చిన్నారి...!

-కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న పోలీసులు

మహదేవపూర్, మార్చి 24, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలకేంద్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. మహాదేవపూర్ గ్రామానికి చెందిన 5 ఏళ్ల చిన్నారిపై అదే గ్రామానికి చెందిన ఇద్దరు మైనర్ బాలురు లైంగిక దాడి చేశారు. పాఠశాల ఆవరణలో ఆడుకుంటున్న చిన్నారిని మభ్యపెట్టి అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మహాదేవపూర్ సిఐ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్సై కె. పవన్ కుమార్ వివరాల ప్రకారం..ఆదివారం ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది. అస్వస్థతకు గురైన చిన్నారిని తల్లిదండ్రులు మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేపిస్తున్నారు.

-కేసు నమోదు, ఆరోపితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు..

చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మహాదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇద్దరు మైనర్ ఆరోపితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న గాలికుంటు నివారణ టీకాలు

-మద్దులపల్లి, అంకుషాపూర్‌లో

85 పశువులకు గాలికుంటు టీకాలు

కాటారం, మార్చి 24, ప్రభాతవార్త



కాటారం మండలంలోని మద్దులపల్లి, అంకుషాపూర్ గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొని రైతులు, పశుపోషకులకు టీకాల ప్రాముఖ్యతను వివరించారు. మొత్తం 65 గేదేలు, 20 గోజాతి పశువులకు ఉచిత టీకాలు వేసినట్లు వెల్లడించారు. ఈసందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ..గాలికుంటు అంటువ్యాధి పికార్నో వైరస్ వల్ల సోకుతుందని తెలిపారు. మరణాల శాతం తక్కువగా ఉన్నప్పటికీ పాల దిగుబడి 50–100% తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం ప్రభావితమవడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. పశువుల పాకలు శుభ్రంగా ఉంచడం, 4 నెలల వయస్సు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు (ప్రతి 6 నెలలకు ఒకసారి) టీకాలు వేయించడం తప్పనిసరి. వ్యాధి సోకినవి వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచడం, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ వాడాలని సలహా ఇచ్చారు. ఈ సంవత్సరం ఉచిత టీకాల కార్యక్రమంలో పశువైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి.రమేష్, డాక్టర్ ధీరజ్, పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం, పశుమిత్రలు నజీమా, గోపాలమిత్ర, చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలోమాల స్వాములకు భిక్షా

మహదేవపూర్, మార్చి 24, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం వీర హనుమాన్ దేవాలయంలో హనుమాన్ మాలధారణ స్వాములకు ఆరుట్ల శ్రీవిష్ణువీణ -భాస్కర చార్యులు దంపతుల ఆధ్వర్యంలో సుమారు 150 మంది స్వాములకు భిక్షా కార్యక్రమం నిర్వహించారు. భక్తి సేవా భావంతో హనుమాన్ మాల ధారణ స్వాములు భిక్షాను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాయి. భజనలు, హనుమాన్ నామస్మరణల మధ్య భక్తి భావంతో పండగ వాతావరణం నెలకొంది. గ్రామస్థులు, యువకులు సేవా భావంతో సహకరించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తిని పెంచుతాయని నిర్వాహకులు ఆరుట్ల భాస్కరాచార్యుల దంపతులు తెలిపారు. హనుమాన్ దేవాలయం గురుస్వామి మాదుగుల బాపు శర్మ, ఆరుట్ల రఘు, ఆరుట్ల పవన్, కాళేశ్వరం మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

ఎస్సై పోచంపల్లి సతీష్

మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

చిట్యాల, మార్చి 24 ప్రభాతవార్త:



ఆర్థిక, మానసిక ఒత్తిడిల నుండి బయటపడడానికి రాజీమార్గమే రాజమార్గమని ఎస్సై పోచంపల్లి సతీష్ అన్నారు. ఏళ్ల తర బాటు కోర్టు కేసుల్లో ఇరుక్కుని చిన్న భిన్నం అవుతున్న వ్యక్తుల కోసం ఈనెల 28న జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఎస్సై చెప్పారు. వివిధ రకాల కేసుల్లో కోర్టు చుట్టూ తిరుగుతున్న వ్యక్తులు రాజీమార్గాన్ని అనుసరించి, చేస్తున్నారని కేసుల నుండి విముక్తి పొందాలని ఆయన సూచించారు. లోక్ అదాలత్ ను కేసుల బారిన పడినవారు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఫిన్ ల్యాండ్ విద్యా అధ్యయన కమిటీలో జూకల్ ఉపాధ్యాయురాలు ఎంపిక

చిట్యాల, మార్చి 24 ప్రభాతవార్త:




మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు మమత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. తెలంగాణ రాష్ట్ర విద్యా విధానాన్ని మరింత మెరుగుపరచడానికి, ఇతర దేశాల్లో అమలులో ఉన్న ఆధునిక విద్యా విధానాలను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన 28 మంది సభ్యుల కమిటీలో ఆమెకు చోటు దక్కడం విశేషం. ఈ కమిటీ భాగంగా మమత యూరోప్‌లోని ఫిన్ ల్యాండ్ దేశానికి ఏప్రిల్ నెలలో పర్యటన చేయనున్నారు. ఫిన్ ల్యాండ్ విద్యా విధానం ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందిన నేపథ్యంలో, అక్కడి బోధన పద్ధతులు, విద్యార్థికేంద్రిత విధానాలు, ఉపాధ్యాయ శిక్షణ విధానాలను సమగ్రంగా అధ్యయనం చేయనున్నారు. తద్వారా, తెలంగాణ రాష్ట్రానికి అనుకూలంగా ఉండే ఉత్తమ విద్యా విధానాలను రూపుదిద్దడంలో ఆమె కీలక పాత్ర పోషించనున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక ఉపాధ్యాయురాలు ఇలాంటి అంతర్జాతీయ స్థాయి కమిటీలో భాగస్వామి కావడం మండలానికి గర్వకారణం. ఈ సందర్భంగా మమత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ., జూకల్ గ్రామ సర్పంచ్ ఎలగుండ సంధ్య రాణి , ఉప సర్పంచ్ మహమ్మద్ అమీర్ సాహెల్ , జూకల్ గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలియజేశారు. ఆమె ఈ పర్యటన తో సేకరించే జ్ఞానం, మన విద్యా వ్యవస్థ అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అలవర్చుకోవాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి24,ప్రభాతవార్త:



రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అలవర్చుకోవాలని తద్వారా ఆరోగ్యకరమైన పంటతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గి నేల ఆరోగ్యం పెరుగుతుందని ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.ప్రీతమ్మమ్మ అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అనేది రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా స్థానిక ఎరువులను ఉపయోగించి చేసే లాభసాటి వ్యవసాయ విధానం అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ఆవుపేడ, ఆవు మూత్రంతో బీజామృతము, జీవామృతం లాంటి పంచకవ్య లాంటి జీవ నియంత్రణ రావణాలను తయారుచేసి వాటి ద్వారా అరికట్టవచ్చని దీని ద్వారా పెట్టుబడి దగ్గి నేలసారం పెరిగి అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. జిల్లా ఉద్యానవన అధికారి మరియన్న మాట్లాడుతూ పంటమార్పిడిపై రైతులు దృష్టిపెట్టాలని, ఆయిల్‌ఫామ్ పంట సాగుచేసి అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాసరావు, శాస్త్రవేత్త నాగహర్షిత, ఏవో తిరుపతిరెడ్డి, టెక్నికల్ ఏవో రాంజీ, ఏఈవోలు సాయిప్రకాష్, పూజిత, రంజిత్ కుమార్, పున్నమి, రైతులు పాల్గొన్నారు.




## మైనర్ బాలికను గర్భవతిని చేసిన నిందితునిపై ఫోక్సోకేసు నమోదు

**-టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి**

మహబూబాబాద్ క్రైమ్,మార్చి24,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో మైనర్ బాలికను గర్భవతిని చేసిన నిందితునిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందంర్ రెడ్డి తెలిపారు. బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటి పరిధిలోని కంకరబోడ్‌కు చెందిన ఎం.డి మౌలానా స్థానిక ఫోటో స్టూడియలో పనిచేస్తున్నాడు. ఫోటో కోసం వచ్చిన బాలికకు మాయమాటలు చెప్పి లోబర్చుకొని సంవత్సరకాలంగా రిలేషన్‌షిప్ కొనసాగిస్తున్నాడు. బాలికలో మార్పును గమనించిన తల్లిదండ్రులు కూతురును నిలదీయడంతో అసలు విషయం చెప్పింది. దీంతో తల్లిదండ్రులు తమ బిడ్డకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టి మంగళవారం నిందితున్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు.

## బార్య కౌన్సిలర్.. మీటింగ్‌లకు భర్త హాజరు

మహబూబాబాద్ టౌన్,మార్చి24,ప్రభాతవార్త:



మహబూబా బాద్ మున్సిపాలిటిలో జరిగే సమావేశాల్లో కౌన్సిలర్‌లు పాల్గొనాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా కౌన్సిలర్‌ల భర్తలు హాజరవుతూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ మున్సిపాలిటిలో మంగళవారం సంత, కమీల, చికెన్ వేస్టేజ్‌కి సంబందించి బహిరంగ వేలం పాట జరుగుతుండగా మున్సిపాలిటికి చెందిన కౌన్సిలర్ భర్త మద్యలో ప్రవేశించి చైర్మన్ ఎదుటే కూర్చున్నారు. బార్య కౌన్సిలర్ అయితే భర్త పెత్తనం చేస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రక్కనే కూర్చోవడం చర్చనీయాంశంగా మారింది. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవలే బహిరంగ సమావేశంలోనే ఎవరు పదవిలో ఉంటే వారే బాధ్యతలు నిర్వహించాలని భర్తలు పెత్తనం చేయెద్దని హుకుం జారి చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తూ మానుకోట మున్సిపాలిటిలో ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నట్లు పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

**-మున్సిపల్ కమిషనర్ వివరణ:**

బార్య కౌన్సిలర్ అయితే భర్త మీటింగ్‌కు రావడం ఏంటని మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కొరగా మీటింగ్‌లకు కౌన్సిలర్‌లు మాత్రమే రావాలని వారి భర్తలు రావొద్దని తెలిపారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

## నియోజకవర్గ అభివృద్ధికై వేం నరేందర్‌రెడ్డిని కలసిన ఇల్లందు ఎమ్మెల్యే

బయ్యారం,మార్చి24,ప్రభాతవార్త:



రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డిలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజక వర్గానికి సంబందించిన పలు అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి ముఖ్యమంత్రి సలహాదారులు, ఎంపి దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని, కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎంపి అభివృద్ధి పనులకు సహకారం అందిస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎంపి అభివృద్ధి పనులకు సహకారం అందిస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట సొసైటి మాజీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రోడ్ల మరమత్తులు చేయించాలని మంత్రికి వినతి

బయ్యారం,మార్చి24,ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రానికి చెందిన హైద్రాబాద్‌లో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులు చిక్కుల శ్రీనివాస్, గొట్టిముక్కల చంద్రశేఖర్ బయ్యారం మండలంలో పలు సమస్యలను రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంగళవారం కలసి మహబూబాబాద్ నుండి బయ్యారం వెళ్లే హైవే రోడ్డు దుస్థితిపై, అలాగే పాకాల వాగుపై ఉన్న పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని భయంతో ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామి ఇచ్చిన ట్లు జర్నలిస్ట్‌లు చిక్కుల శ్రీనివాస్, గొట్టిముక్కల చంద్రశేఖర్‌లు తెలిపారు.

## ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

మహబూబాబాద్ టౌన్,మార్చి24,ప్రభాతవార్త:

భర్త వేదింపులు తట్టుకోలేక వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మానుకోటలో చోటుచేసుకుంది. పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటిలోని బిటిఆర్ నగర్ కాలనికి చెందిన వీరేష్ అనే వ్యక్తితో సునితకు 15ఏళ్ల క్రితం వివాహం జరిగింది. గత కొంతకాలంగా వీరేష్ మద్యానికి బానిసై సునితను ఇబ్బందులకు గురిచేస్తుండడంతో ఈ నెల 23న ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి మల్లమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా మృతురాలికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.

## హజ్‌యాత్రకు వెళ్లే వారికి వ్యాక్సినేషన్

మహబూబాబాద్ టౌన్,మార్చి24,ప్రభాతవార్త:



హజ్‌యాత్రకు వెళ్లే యాత్రకుల కోసం రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా అఫ్జల్ బియాబాని ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎస్ ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సుధాకర్, వ్యాక్సినేషన్ అధికారి లక్ష్మినారాయణ స్వామి, వైద్య సిబ్బంది పాల్గొని యాత్రికులకు టీకాలు అందించారు. 60సంవత్సరాలు పైబడిన వారికి బూస్టర్‌డోస్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హజ్‌కమిటీ కోఆర్డినేటర్ సర్వర్ మోహినుద్దిన్, ఖాజీ షేక్ అక్రం తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో కానిస్టేబుల్ లింగయ్య ప్రతిభ

**-అభినందించిన జిల్లా ఎస్పీ శబరీష్**

మహబూబాబాద్ క్రైమ్,మార్చి24,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ లింగయ్య అంతర్జాతీయ స్థాయిలో రాణించడం మహబూబాబాద్ జిల్లాకు గౌర్వకారణమని జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పిని కానిస్టేబుల్ లింగయ్య మర్యాదపూర్వకంగా కలిసి తాను ఇప్పటి వరకు సాదించిన విజయాలను ఎస్పికి తెలిపారు. ఈ సందర్భంగా లింగయ్య సాదించిన విజయాలను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవర్చుకోవాలని సూచించారు. అతన్ని శాలువాతో సత్కరించి జిల్లా పోలీస్‌శాఖ తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పి విజయ్‌ప్రతాప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిషేద చట్టంపై అవగాహన

మహబూబాబాద్ టౌన్,మార్చి24,ప్రభాతవార్త:

మహబూబాబాద్‌జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో బాల్య వివాహాలపై న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా న్యాయసేవాధికార సంస్థ అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కృష్ణ మాట్లాడుతూ బాల్యవివాహాల వలన జరిగే దుష్ప్రభావాలను వివరించారు. రాజ్యాంగం కల్పించిన ఉచిత, నిర్భంద విద్య హక్కు ప్రాథమిక హక్కులలో భాగమని తెలిపారు. విద్యార్థినిలందరూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం సంస్థ రూపొందిన పలు లఘుచిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేంద్రమ్మ, వైస్ ప్రిన్సిపల్ నాగవల్లి, బోధన సిబ్బంది నాగవల్లి, ఉమ, కరుణ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ యాకయ్య

నరసింహుల పేట మార్చి 24 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మంగళవారం చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ పెదమాముల యాకయ్య



ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలో అన్ని కూడలిలో స్వచ్ఛంద సంస్థ అధికారుల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక డి ఎల్ పి ఓ పుల్లారావు ఎంపీ ఓ యాకయ్య పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ యాకయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పాలకవర్గ సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ కైలా రవి

నరసింహుల పేట మార్చి 24 (ప్రభాతవార్త)

ప్రజలు పాలకవర్గం అధికారుల సహకారంతో పకీరతండా గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని సర్పంచ్



గుగులోత్ కైలా రవి అన్నారు. మంగళవారం మండలంలోని పకీర తండా గ్రామపంచాయతీ పరిధిలోని 15 ఫైనాన్స్ గ్రాండ్స్ కింద మంజూరైన సిసి రోడ్డు పనులను ప్రారంభించి అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు పాలకవర్గం ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిషన్ నాయక్ వార్డు సభ్యులు రవి శీను బాల్య చంద్రు నాయక్ వెంకన్న గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### 108 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కే నజారుద్దీన్

నరసింహుల పేట మార్చి 24 (ప్రభాతవార్త)

వేసవికాలం దృష్టిలో పెట్టుకొని 108 సిబ్బంది ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తిన వారికి సేవలు అందించేందుకు అప్రమత్తంగా ఉండాలని అంబులెన్స్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కే నజీరుద్దీన్ అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబులెన్స్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అంబులెన్స్ లో ఉన్న మందులు రికార్డులను పరిశీలించారు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని 24 గంటలు ఓ ఆర్ ఎస్ ద్రావణాలు గ్లూకోస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సిబ్బంది అలర్ట్ గా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఈఎంఈ మహేష్ కుమార్ గౌడ్ బిక్షపతి నాయక్ పైలెట్ బండపల్లి రవి తదితరులు పాల్గొన్నారు



## పరిసర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత సర్పంచ్ యాకయ్య

నరసింహుల పేట మార్చి 24 (ప్రభాతవార్త)

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని మండల కేంద్రం సర్పంచ్ పెదమాముల యాకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దోమల నియంత్రణలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో వీధి వీధిన దోమలు నియంత్రణ కోసం ఫ్లాగ్ నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు తమ బాధ్యత తీసుకొని ముందుకు వెళితే గ్రామాన్ని ఆదర్శవంతంగా పాలకవర్గం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## త్రాగునీటి సాగునీటి సమస్యలు పరిష్కరించాలని మంత్రిని కలిసిన విప్ డాక్టర్ రామచంద్రనాయక్

నరసింహుల పేట మార్చి 24 (ప్రభాతవార్త)

డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రజల రైతుల అవసరాల నిమిత్తం వేసవికాలంలో ఎలాంటి త్రాగునీటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా డోర్నకల్ నియోజకవర్గానికి ప్రత్యేకమైన చొరవ తీసుకొని త్రాగు సాగునీరు సమస్యను పరిష్కరించాలని మంగళవారం హైదరాబాదులోని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని మంత్రిని వేడుకున్నారు.



## ఆశా వర్కర్ల హామీలను వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా నాయకులు గునుగంటి మోహన్

నరసింహుల పేట మార్చి 24 (ప్రభాతవార్త)

చాలీ చాలని వేతనాలతో కుటుంబం పోసిన భారంగా ఉద్యోగరీత్యా



విధులు నిర్వహిస్తూ అనేక కుటుంబ ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్ ముందు ఆందోళన చేపట్టారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మందులయాకు నాయకులు ఉస్మాన్ ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహదేవపూర్‌లో గాలికుంటు వ్యాధి టీకాల ప్రచార రథం ప్రారంభోత్సవం

మహదేవపూర్, మార్చి 24, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక పశువైద్యశాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలపై అవగాహన కల్పించే ప్రచార రథాన్ని మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మహదేవపూర్ సర్పంచ్ హసీనా భాను జెండా ఊపి ప్రారంభించారు. మార్చి 24 మరియు 25 తేదీలలో మహదేవపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రచార రథం ద్వారా రైతులకు అవగాహన కల్పించబడుతుంది. ఈ కార్యక్రమంలో పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి పెంపు, వ్యాధి నివారణ వంటి అంశాలపై వివరంగా చైతన్యం కల్పించబడుతుందన్నారు. మహదేవపూర్ మండలంలో సుమారు 12,000 పశువులకు టీకాలు వేయడం లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని గ్రామాలలో విస్తృత స్థాయిలో టీకాకరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, పాలు పంచుకొని తమ పరిధిలోని గ్రామంలో ఈ రథానికి ఆహ్వానం పలకాలని కోరడం జరుగుతుంది. కార్యక్రమంలో డాక్టర్ రాజబాబు గౌడ్, సిబ్బంది నాగభూషణం, లావణ్య పాల్గొన్నారు.



## ఆటో కార్మికులను ఆదుకోవాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 42లక్షల మంది గిగ్ వర్కర్లని ప్లాట్ ఫామ్ బేస్ట్ కార్మికులను, వృద్ధ తల్లిదండ్రులను ఆదుకోటానికి రూపొందించిన బిల్లులకి ఆమోదం తెలిపిన రాష్ట్ర క్యాబినెట్ కి ధన్యవాదాలని, ఆయా వర్గాలకు మేలుచేస్తే మంచి నిర్ణయాలు, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 45లక్షల మంది ఆటోకార్మికులని ఆదుకోటానికి ఆటో డ్రైవర్ల సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని ఆటో కార్మికులు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారని ప్రజావేదిక చైర్మన్ తిరునహరి శేషు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం లాంటి సౌకర్యం కల్పించడం వలన ఆటో కార్మికుల ఆదాయంపై ప్రతికూల ప్రభావంపడింది కాబట్టి ఆటో కార్మికులను కూడా ఆదుకునే నిర్ణయాలు చేయాలని ప్రజా వేదిక మీకు విజ్ఞప్తి చేస్తుందన్నారు. నిరుద్యోగ యువత, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలుఆటో కార్మికులుగా పనిచేస్తున్నారని, వారిని ఆదుకునే విధంగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటుతోపాటు మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ఆటో భరోసా క్రింద సంవత్సరానికి 12వేల రూపాయల ఆర్థిక సహాయం కూడా చేయాలని ప్రజా వేదిక మీకు విజ్ఞప్తి చేస్తుందన్నారు.

## ఇనుగుర్తి గ్రామ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

### గ్రామ సభలో సర్పంచ్ తమ్మడపల్లి కుమార్

ఇనుగుర్తి, మార్చి 24, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని, అందరి భాగస్వామ్యంతోనే గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుమార్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న దీర్ఘకాలిక, తక్షణ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆదాయ వ్యయాల నివేదికను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలను నేరుగా సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే, మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలని, పారిశుధ్య నిర్వహణలో పాలకవర్గం, అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. దోమల బెడద నివారణకు గ్రామంలో ప్రారంభించిన ఫాగింగ్ ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయిందని, దానిని తక్షణమే కంప్లీట్ చేయాలని ప్రజలు కోరారు. ఇనుగుర్తి నుంచి అన్నారం వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణంపై సభలో ప్రత్యేక చర్చ జరిగింది. రాజకీయ పలుకుబడిని ఉపయోగించైనా సరే వెంటనే రోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలిపించి పనులు పూర్తయ్యేలా చూడాలని పలువురు గ్రామస్తులు సర్పంచ్‌ను కోరారు. కాగా, గ్రామాభివృద్ధికి కీలకమైన గ్రామసభకు ప్రజలు ఆశించిన స్థాయిలో అధిక సంఖ్యలో హాజరుకాకపోవడం పట్ల ప్రజాప్రతినిధులు పెదవి విరిచారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అభిప్రాయపడ్డారు. చివరగా వేసవి దృష్ట్యా నీటి సమస్య నివారణ, పారిశుధ్యం మెరుగుదల తదితర కీలక అంశాలపై సభలో తీర్మానాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి, దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, బిల్ కలెక్టర్ ఉమ్మగాని మధుసూదన్, వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, పరశురాం, చిన్నాల ప్రశాంత్, గుజ్జునూరి శ్రీకాంత్, వివిధ పార్టీల నాయకులు దీకొండ వెంకన్న గౌడ్, చిన్నాల కట్టయ్య యాదవ్ తదితరులతో పాటు అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఐకెపి బాధ్యులు, గ్రామస్తులు



# క్షయ రహిత సమాజమే లక్ష్యం..

-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక

-కాటారంలో ఘనంగా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం



**కాటారం, మార్చి 24, ప్రభాతవార్త**

కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి (టీబీ) నివారణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం.మౌనిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు క్షయ వ్యాధి పట్ల విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.. క్షయ వ్యాధి 'మైకో బ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్' అనే బ్యాక్టీరియా ద్వారా సోకుతుందని, ఇది ప్రధానంగా గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని తెలిపారు. బాధితులు దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు వచ్చే తుంపర్ల ద్వారా ఈ వ్యాధి ఇతరులకు సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రెండు వారాలకు మించి తగ్గని దగ్గు, తీవ్రమైన జ్వరం మరియు రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటివి ఉంటాయని తెలిపారు. టీబీ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిస్థాయి ఉచిత చికిత్స అందుబాటులో ఉందని డాక్టర్ తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులలో ఉచితంగా కఫం (తేమడ) పరీక్షలు, ఎక్స్‌రేలు నిర్వహిస్తారని వివరించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా, పౌష్టికాహారం కోసం ప్రభుత్వం బియ్యం, పప్పులు వంటి ఆహార దినుసులను కూడా ఉచితంగా అందజేస్తుందని పేర్కొన్నారు. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు తప్పనిసరిగా నోటికి రుమాలు అడ్డు పెట్టుకోవాలని, మాస్కులు ధరించాలని సూచించారు. వ్యాధి సోకిన వారు మందుల కోర్సును మధ్యలో నిలిపివేయకూడదని, అలా చేస్తే వ్యాధి మరింత ముదిరే అవకాశం ఉందని హెచ్చరించారు. అందరం కలిసికట్టుగా కృషి చేస్తే టీబీని పూర్తిగా నిర్మూలించవచ్చని, 'ఎస్! వి కెన్ ఎండ్ టీబి' అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, మహిళా హెల్త్ సూపర్వైజర్ సరళ, జిల్లా అకడమిక్ టీం సభ్యులు కాపర్తి రాజు, మహిళా హెల్త్ అసిస్టెంట్ నిర్మల, స్టాఫ్ నర్స్ కృపావరం, ఫార్మసిస్ట్ రష్యా, ల్యాబ్ టెక్నీషియన్లు పుష్పలత, రాజు, ఇమ్మానియేల్, ఆశా కార్యకర్తలు జయప్రద, రాజేశ్వరి, లక్ష్మీ, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జంతుశాస్త్ర విభాగంలో జాతీయ సదస్సు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త :**




కాకతీయ విశ్వవిద్యాలయంలో జీవశాస్త్ర రంగంలోని పురోగతులపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సు ప్రారంభోత్సవం మంగళవారం జంతు శాస్త్ర విభాగంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప కులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో త్వరలో"జీవ విజ్ఞాన కేంద్రం, ఔషధ శాస్త్ర కేంద్రం అనుబంధ శాస్త్రాల కేంద్రం" స్థాపనకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని తెలిపారు. అవసరమైన అనుమతులు లభించిన వెంటనే ఈ కేంద్రాన్ని ప్రారంభించి జీవశాస్త్రం, ఔషధ శాస్త్రం, అనుబంధ రంగాలలో ఉన్నత స్థాయి పరిశోధనలకు వేదికగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈకేంద్రం ద్వారా విద్యార్థులు, పరిశోధకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రయోగశాలల్లో పనిచేసే అవకాశాలు పొందుతారని, అంతరశాఖ సహకారంతో కొత్త ఆవిష్కరణలు వెలువడే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజారోగ్యం, ఔషధ అభివృద్ధి, పర్యావరణ సంరక్షణ వంటి కీలకరంగాల్లో పరిశోధనలకు ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా ప్రయోజనకరమైన పరిశోధనలను ప్రోత్సహించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం కృత్రిమ మేధ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, అయితే అది మనుషులను భర్తీ చేయలేదన్నారు. మనుషుల ఆలోచనలు, సూచనలు, మార్గదర్శకత ఆధారంగానే కృత్రిమ మేధ పనిచేస్తుందని వివరించారు. అందువల్ల విద్యార్థులు ప్రాథమిక శాస్త్రాలపై పట్టుసాధిస్తూ సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొ.మామిడాల ఇస్తారీ, జువాలజీ విభాగ అధిపతి ప్రొ.వెంకయ్య, కేయూ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.మనోహర్, ఆచార్యులు ప్రొ.షమిత, ప్రొ.నారాయణ పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న హుండీ ఆదాయం రూ.45,5,628

**ఓదెల,ప్రభాత వార్త:**

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో 27 ఆగస్టు 2025 నుండి 24 మార్చి 2026 వరకు హుండీ లెక్కింపు ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య !! ధర్మకర్తలు, భక్తులు, సేవా సమితి అలాగే పర్యవేక్షణాధికారి డివిజనల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో హుండీలు విప్పి లెక్కించగా ఏడు నెలలకు 45,05,628 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పోలీస్ సిబ్బంది సేవా సమితి సభ్యులు ఆలయ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

- క్షయ నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 24:**

ఆత్మకూరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. డాక్టర్ స్పందన ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను పొందారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొని మాట్లాడుతూ, హనుమకొండ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసి, స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించారు. హైరిస్క్ గ్రామాల్లో వందశాతం స్క్రీనింగ్ నిర్వహించాలని, టీబీ బాధితులు క్రమం తప్పకుండా మందులు, పౌష్టికాహారం తీసుకుంటే పూర్తిగా కోలుకోవచ్చని సూచించారు. వచ్చే ఏడాది నాటికి జిల్లాను టీబీ ముక్త్ జిల్లాగా మార్చేందుకు అధికారులు, ప్రజలు కలిసి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే టీబీ నియంత్రణలో విశేషంగా పనిచేసిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లాలో టీబీ నియంత్రణ కోసం 100 రోజుల ప్రత్యేక క్యాంపెయిన్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె. నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్, ఆత్మకూరు ఎంపీడీవో ఎం. శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రుబీనా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. స్పందన, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరీరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






## హెచ్ టి పత్తిపై అవగాహన

**గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త**

మండలంలోని బొద్దుగొండ గ్రామం రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా రైతులకు అవగాహన




సదస్సు నిర్వహించారు. ఇందులో రైతులకు హెచ్ టి పత్తి వల్ల కలిగే ప్రతికూలతల గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ టి పత్తి వల్ల అధిక విత్తన ఖర్చు, అధిక నీటి అవసరం ఏర్పడుతుందని, నాటిన వంద రోజుల తర్వాత పత్తిలో పురుగును తట్టుకునే శక్తి తగ్గిపోతుందన్నారు. అదేవిధంగా పర్యావరణానికి హాని, ఆరోగ్య సమస్యలు, అధిక పెట్టుబడి, జీవవైవిద్యానికి ముప్పు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనోజ్ కుమార్, సర్పంచ్ బండ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్ కు మందకృష్ణ పరామర్శ

**గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త**

ఇటీవల పిత్రు వియోగానికి గురైన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు



జాటోతు హుస్సేన్ నాయక్ ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పరామర్శించారు. మృతుడు లచ్చు నాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు ఆయన వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఉన్నారు. అదేవిధంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కూడా హుస్సేన్ నాయక్ సోదరులను పరామర్శించారు.

## 26న బంద్‌ను విజయవంతం చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త :**

పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా పిడిఎస్‌యు రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపును విజయవంతం చేయాలని మంగళవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 వార్షిక సంవత్సర బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం మనందరికీ తెలిసిందే దీనిలో విద్యారంగానికి చాలా తక్కువ శాతం నిధులు కేటాయించడం జరిగిందని, విద్యార్థి సంఘాలు,ఉపాధ్యాయ సంఘాలు, బుద్ధ జీవులు ప్రజాస్వామిక వాదులు బడ్జెట్లో విద్యకు కనీసం 20శాతం నిధులు అయిన కేటాయించాలని తమ అభిప్రాయాలు తెలియజేసినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా 8శాతం నిధులు మాత్రమే కేటాయించడం విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేశారన్నారు. ఈసందర్భంగా చేపట్టిన బంద్‌ను విద్యార్థులు బుద్ధి జీవులు ప్రజాస్వామ్యవాదులు అందరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మోహన్, మహేష్ యూనివర్సిటీ నాయకులు రాంబాబు, వెంకటేష్, అశోక్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే సహించేది లేదు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మహముత్తారం కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**-పారిశుద్ధ్య పనులపై విద్యాశాఖ అధికారులకు సీరియస్ వార్నింగ్**

**-పాఠశాల ప్రాంగణాన్ని వెంటనే శుభ్రం చేయాలని ఆదేశాలు**

మహముత్తారం, మార్చి 24, ప్రభాతవార్త



పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, తక్షణం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం మహాముత్తారం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అపరిశుభ్రతగా ఉంటే పరిసరాల్లోకి విష జంతువులు వచ్చే అవకాశం ఉన్నందున, విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. అందువల్ల తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశుభ్రంగా మార్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేపట్టిన పారిశుద్ధ్య పనుల ఫోటోలను తనకు పంపించాలని సూచించారు. అదనంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతూ పచ్చదనం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వెళ్లే రోడ్డు నిర్మాణం ఇంకా పూర్తికాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు మరియు విద్యుత్ పనులను వెంటనే ప్రారంభించి, బుధవారం నుండి పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంచినీటి సరఫరా విషయమై మిషన్ భగీరథ అధికారులు పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీ అనంతరం, జిల్లా కలెక్టర్ 10వ తరగతి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. హలో స్టూడెంట్స్.. ఎలా ఉన్నారు..? ఇప్పటి వరకు ఎన్ని పరీక్షలు వ్రాసారు..? ఎలా వ్రాసారు..? ఇంకా ఎన్ని పరీక్షలు మిగిలి ఉన్నాయి..? అని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలను కూడా విజయవంతంగా పూర్తి చేయాలని, బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ ముద్రమళ్ల రాజేందర్, తహసీల్దార్ దండు శ్రీనివాస్, ఎంపిడిఓ ప్రకాష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కొండగొర్ల బాపు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుంది

**-టీబీపై పోరాటం మన అందరి బాధ్యత...**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందనీ టీబీపై పోరాటం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టీబీ దినోత్సవంలో మున్సిపల్ కార్మికులకు ఏర్పాటు చేసిన ఉచిత టీబీ స్క్రీనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబీపై ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలని సూచించారు. ప్రభుత్వం టీబీ నిర్మూలనకు అనేక కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యంగా టీబీ రహిత తెలంగాణ కోసం మన జిల్లాకు మొబైల్ ఎక్సరే మిషన్ ను అందించడం జరిగిందని అన్నారు. జిల్లా లో టీబీ నిర్మూలనకు 35 గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలలో మొబైల్ ఎక్సర్ ద్వారా ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ చేపట్టి 6 నెలలు పాటు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. లక్షణాలు గుర్తించిన వ్యక్తులకు ఉచిత వైద్య సేవలతో పాటు పోషణ కిట్లను సైతం అందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కార్మికులు, ఆశా కార్యకర్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో సైనికులని అభినందించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో భాగంగా మున్సిపల్ కార్మికులకు, ఆశా సిబ్బందికి ప్రత్యేకంగా వైద్య శిభిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిని, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారుమున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్యు మాట్లాడుతూ క్షయ వ్యాధిసోకిన వ్యక్తులను గుర్తించి వైద్య సేవలు అందించి పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా మార్చాలని తెలిపారు. వైద్యసేవలు అందించే వైద్య సిబ్బంది ప్రజలకు దేవుళ్ళతో సమానమని తెలిపారు. అనంతరం మొబైల్ ఎక్స్ రే ద్వారా మున్సిపల్ కార్మికుల కు ఛాతీ ఎక్స్ రే తీయు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య సైతం ఎక్స్ రే తీపించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, కౌన్సిలర్ అప్పం కిషన్, వైద్యులు డా ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మహబూబాబాద్ టౌన్, మార్చి24, ప్రభాతవార్త:

గత ఎన్నికల్లో ఉద్యోగులకు ఇచ్చిన హామిలను అమలు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ కోరారు. మంగళవారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వ విద్య రంగ అభివృద్ధికి ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఎ, పిఆర్సిల విషయంలో మొండిచేయి చూపించిన ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టారు. విద్యకు 15శాతం నిధులు కేటాయిస్తామని మెనిఫెస్టోలో ప్రకటించి ఇప్పుడు 8.23శాతం కేటాయించడం అన్యాయమని, ఇది విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోగా పిఆర్సి ఫిట్‌మెంట్‌ను ప్రకటిస్తామని ఎన్నికల్లో హామి ఇచ్చి ఇప్పటి వరకు పిఆర్సి అమలు చేయకపోవడంతో ఉద్యోగులు నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి చిత్తశుద్ధితో కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చుంచు శ్రీశైలం, రాజకొండ ఉపేందర్, బిక్షపతి, రామలింగారెడ్డి, బాబురావు, విద్యాసాగర్, సురేందర్, నరసింహరాజు, యాదగిరి, బాలాజి, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, శివకుమార్, ఆదినారాయణ, రాజు, వీరయ్య, రాఘవేందర్, అంజయ్య, విష్ణువర్ధన్, హైమ, హరిణి, శ్రీలత, అనసూయ, శృతి, రిజ్వానా, అనిత తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రతలో కంటిచూపు కీలకం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-డ్రైవర్‌లకు ఉచిత కంటి పరీక్షల శిభిరం..**

**-ప్రారంభించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీభూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్ల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరాన్ని హన్మకొండకు చెందిన శరత్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, డ్రైవర్ల కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, వారి ప్రాణ భద్రతను కాపాడడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. డ్రైవర్లు తమ కంటి చూపును నిరంతరం పరీక్షి ంచించుకుని అవసరమైన చికిత్స పొందాలని సూచించారు. ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో డ్రైవర్లు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్‌టేకింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు. అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. కంటిచూపు సరిగా లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతుందని, రోడ్డుపై సూచనలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి డ్రైవర్ తన భద్రతతో పాటు తన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఎస్పీ కళ్లద్దాలు అందజేశారు. సుమారు 300 మందికి పైగా ఆటో, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డిఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఎస్సై మచ్చ సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం దేవస్థానం సిబ్బంది బదిలీలు..!

**కొత్త నియామకాలు ఖరారు**

మహాదేవపూర్, మార్చి 24, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిలో ముఖ్య మార్పులు జరిగినట్లు సమాచారం. దేవస్థానం సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్, అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంకు, ఆదిలాబాద్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా ఉన్న రవి కొడవటంచ లక్షీ ్మనరసింహస్వామి ఆలయానికి డిప్యూటేషన్ పై వెళ్ళనున్నట్లు సమాచారం. కొండగట్టు దేవస్థానం నుంచి కొత్త బదిలీలు...!కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఉమా మహేశ్వర్‌ను కాళేశ్వర ఆలయానికి బదిలీ చేసినట్లు సమాచారం. ఈ మార్పులతో కాళేశ్వరం దేవస్థాన విధులు మరింత సజావుగా జరిగేలా చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

# గంధంపల్లి సిహెచ్‌సిలో ఉచిత హెల్త్‌క్యాంపు

బయ్యారం, మార్చి24, ప్రభాతవార్త:



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం మెగా ఉచిత హెల్త్‌క్యాంపును కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు, డెంటల్, ఆర్థోపెడిక్, కళ్ల వైద్యనిపుణులు, జనరల్ మెడిసిన్ వైద్యులు వైద్యశిభిరంలో సేవలు అందించారు. పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బయ్యారం పిహెచ్‌సి డాక్టర్ ఉస్మాన్, ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, రవి, పవన్, సిబ్బంది పాల్గొన్నారు.